


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 23 ఆగస్టు 2025

పేజీలు 15





## ఆ సచివాలయం అంతా జగన్మోహనం

నిక్షేపంగా గత ప్రభుత్వ పథకాలు

- ప్రభుత్వ మారిన సిబ్బందిలో మారని జగనన్న పై అభిమానం
- వైసీపీ సేవలు ఇప్పటికీ పరితపిస్తూ....
- బత్తలపల్లి మండలం కోట్ల మరి సచివాలయంలో ఇప్పటికీ భద్రంగా జగనన్న బోర్డులు

03

**వైసిపి ప్రభుత్వం మారి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి నెల కాదు రెండు నెలలు కాదు ఏకంగా ఏడాదిన్నర అవుతున్నా.... ఆ సచివాలయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నా.... వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నా... వారి పట్ల అభిమానం ఇంకా తీరలేదు.. ఆయనపై తనకున్న అభిమానాన్ని నిరూపించేందుకు ఎప్పుడైనా ఎక్కడైనా రెడీ అనే పరిస్థితిలో ఉన్నట్లుంది అక్కడ సిబ్బంది. అందుకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల బోర్డులు ఇతరత్రా వస్తువులు ఒక మ్యూజియంలో భద్రపరిచారు. పాండవులు వనవాసం వెళ్లే ముందు తమ విల్లంబులన్నీ జమ్మి చెట్టులో భద్రపరిచి వెళతారు.. వనవాసం తీరిన తర్వాత ఆ విల్లంబులు అవసరమవు తాయని అర్జునుడికి బాగా తెలుసు.**

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/బత్తలపల్లి మేజర్ న్యూస్**

బత్తలపల్లి మండలం పోట్లమర్రి సచివాలయ సిబ్బందికి పాండవుల వనవాసం గుర్తొచ్చినట్లుంది. ఎప్పుడైనా జగన్మోహన్ రెడ్డి వనవాసాన్ని ముగించుకొని తిరిగి రాకుండా పోతారా... అప్పుడు తాము భద్రపరిచిన ఆ వస్తువులన్నీ అవసరం పడకపోతాయా అనుకున్నట్టు ఉంది... ఆ సచివాలయం సిబ్బంది అన్నంత పని చేసేస్తున్నారు. పోట్లమర్రి సచివాలయ ఉద్యోగులు వైసిపి పార్టీకి



ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం అమలులో

## జిల్లా మొదటిస్థానంలో ఉండాలి..

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం అమలులో జిల్లా మొదటిస్థానంలో ఉండేలా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. శుక్రవారం న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కేంద్ర ప్రభుత్వం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకంపై పోర్టల్ ప్రదర్శన (ఎ.కె.ఎ. పోర్టల్ ప్రదర్శన) నిర్వహించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ సురేష్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు ఆదేశాలిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద గుంతకల్లు మండలంలోని గుండాల తాండా, వజ్రకరూరు మండలంలోని వెంకటంపల్లి చిన్నతాండా, వెంకటంపల్లి పెద్దతండా, సింగనమల మండలంలోని నాగులగుడ్డం, నాగుల గుడ్డం తాండా గ్రామాలు ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ

మిగతా 2లో



సినీ నటుడు మంచు మనోజ్ రాకతో

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు అభినందనల వెల్లువ

**అమరాపురం మేజర్ న్యూస్ :**

మండలంలో ప్రముఖ శైవక్షేత్రమైన హేమావతి సిద్దేశ్వర స్వామి దేవాలయాన్ని శుక్రవారం ప్రముఖ సినీనటుడు మంచు మనోజ్, భూమా మౌనిక రెడ్డి దంపతులు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఉమాదేవి దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా హేమావతి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గజమాలతో భారీ స్వాగతం పలికారు. అనంతరం ఇంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ఆలయం మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అదే విధంగావిశేష పూజల్లో మంచుమనోజ్ దంపతులు విశేష పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు దేవాలయ విశిష్టతను వివరించారు. అనంతరం భైరవేశ్వరుడు, దొడ్డీశ్వరుడు దేవాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా హేమావతి లోమానవాకృతిలో సిద్దేశ్వరుని దర్శించుకోవడం చాలా అదృష్టమని ఈ సందర్భంగా మంచు మనోజ్ దంపతులు పేర్కొన్నారు. దేవాలయ విశిష్టతను ఆలయ అర్చకులు వివరించారు. సెలబ్రిటీ సినీ నటుడు మంచు మనోజ్ హైదరాబాద్ ఎక్కడ మారుమూల

మిగతా 2లో

## 36 కోట్ల విద్యార్థులకు.. మోసం బ్రో.. జరభద్రం!!?

- రూ. కోట్లు సాయం చేసేవానికి ఒక్కొక్కరితో రూ.వేలు అవసరమా?
- ఆన్లైన్ దరఖాస్తు ఓపెన్ చేస్తే చెల్లించుకోవాల్సిందే
- ఏ లెక్కన తీసుకున్నా ఇచ్చేవారే కోటీశ్వరులుగా
- సైబర్ యంత్రాంగం దృష్టి పెట్టాలంటున్న పలువురు ప్రముఖులు
- టచ్ చేస్తే ఇదో భారీ మోసానికి రంగం సిద్ధం

4లో

మూడు నెలల్లో అనంతపురం - తగరకుంట రోడ్డు

## మరమ్మతులు పూర్తి చేస్తాం

- రోడ్డు పనుల పరిశీలనలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- ఎమ్మెల్యే సునీత ఆదేశాలతో పనులు వేగవంతం



**రాప్తాడు మేజర్ న్యూస్ :**

తాను తోపుగా చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే నిర్వాకంతో ఐదేళ్లుగా అనంతపురం - తగరకుంట మార్గంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. మూడు నెలల్లో రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేసి దీనికి విముక్తి కలిగిస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం నుంచి తగరకుంట మార్గంలో జరుగుతున్న రోడ్డు పనులను భోగినేపల్లి సమీపంలో ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతపురం నుంచి తగరకుంట రోడ్డులో బి.యాలేరు గ్రామ సమీపంలో 14.2 కిలోమీటర్లు నుంచి 39కిలోమీటర్లు వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతింది. సుమారు 25కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి 2021లో ప్రారంభించి 2023లో పూర్తి చేసేవిధంగా పనులు చేపట్టాల్సి ఉంది. కానీ అప్పటి ఎమ్మెల్యే తోపు ప్రకాష్ రెడ్డితో పాటు ఆయన సోదరులు కమీషన్ల కోసం కాంట్రాక్టర్లను బెదిరించడంతో వారు పనులు చేయలేదు. దీంతో గత ఐదేళ్లు ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు కూడా జరిగాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే సునీత ఈనెల 20వ తేదిలోగా పనులు ప్రారంభించాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు.

ఈ నేపథ్యంలో 2రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఈ పనులను ఎమ్మెల్యే సునీత అధికారులతో కలసి పరిశీలించారు. రోడ్డు నిర్మాణం నాణ్యతగా ఉండాలని.. అలాగే త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లలో తోపు సోదరుల నిర్వాకానికి ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారన్నారు. ఈ మార్గంలో వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదన్నారు. ఇక్కడే కాకుండా ఇంకా చాలా చోట్ల కమీషన్ల కోసం పనులు అడ్డుకున్నారన్నారు. మూడు నెలల్లో ఈ పనులు పూర్తి చేస్తామని.. ఇక నుంచి ప్రజలకు ఇబ్బందులు ఉండవని ఆమె తెలిపారు.




## 10 కిలోల గంజాయి స్వాధీనం..

ఆరుగురు వ్యక్తులు అరెస్ట్

**కదిరి శివన్నారాయణ స్వామి**

**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధిలోని కొండమ నాయుడు పాలెం గ్రామ సమీపంలోని సచివాలయం వెనుక ఉన్న గుట్టలో గంజాయి అక్రమ రవాణా, అమ్మకం చేస్తున్న ఆరు మందిని అరెస్టు చేసి, వారి నుండి పది కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు కదిరి డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి వెల్లడించారు. శుక్రవారం స్థానిక అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి, సీఐ నిరంజన్ రెడ్డితో కలిసి వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ వి. రత్న ఆదేశాల మేరకు కదిరి రూరల్ అప్ గ్రేడ్ సిఐ జి.నిరంజన్ రెడ్డికి రాబడిన సమాచారం మేరకు కదిరి పిఎస్ఐ సుమతి, పోలీసులు కొండమనాయుని పాల్యం గ్రామంలో సచివాలయం వెనుక గల గుట్ట వద్ద గురువారం సాయంత్రం 5 గంటల

మిగతా 2లో

## మండల అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను నియమించండి..



గుమ్మగట్ట,మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండలం లో గ్రామ సచివాలయ పరిధిలో పనిచేస్తున్న అగ్రి కల్చర్ అసిస్టెంట్ లేకపో వడంతో రైతులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. మండలం లోని వివిధ గ్రామాల రైతులు తమ రైతులకు కావల సిన సదుపాయాలు సబ్సిడీలు సంబంధించిన వివరాలు తెలుసుకోవడానికి స్థానిక వ్యవసాయ కార్యాలయం చుట్టూ తిరిగిన ఫలితం లేదని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత వ్యవసాయ శాఖ అధికారుల స్పందించి వ్యవసాయక మండల వ్యవసాయ అసిస్టెంట్ అధికారి నియమించి రైతులు ఆదుకోవాలని రైతుల కోరుతున్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి జరుపుకోవాలి

**శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు - ఎస్సై శివ**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని వినాయక చవితి సందర్భంగా అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరు "గణేష్ ఉత్సవ - 2025" ఆన్లైన్ పోర్ట్ ఉంది, ఇందులో ఆన్లైన్లో ప్రతి ఒక్కరు అప్లై చేసుకోవాలని కమిటీ సభ్యులకి పర్సనల్ నెంబర్ కి ఓటిపి వస్తే ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని, అలాగే పోలీస్ స్టేషన్లో పరిమిషన్ కూడా తీసుకోవాలని, ఉత్సవ కమిటీ సభ్యులు ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా దగ్గరుండి చూసుకోవాలని, గతంలో మండలంలో రెండు, మూడు సంఘటనలు జరిగాయని, అలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని, ఇప్పుడు వర్షాకాలం కాబట్టి కరెంట్ సరఫరా సక్రమంగా ఉందో లేదో చూసుకోవాలని, వినాయక నిమజ్జనం చేయు సమయంలో వంకలు చెరువులు దగ్గరకు నీరు ఎక్కువగా ఉండటం వల్ల పిల్లలు తీసుకుపోకూడ జాగ్రత్తలు తీసుకోవాలని, ఏలాంటి పోలీసులు పర్మిషన్ లేకుండా వినాయక చవితి సందర్భంగా వినాయకుని కూర్చోబెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పోలీసుల సూచనలు పాటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి జరుపుకోవాలని ఎస్సై శివ తెలిపారు.

## పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి

**సమీకృత ప్రకృతి వ్యవసాయంపై క్షేత్రస్థాయిలో అవగాహన**



విడపనకల్, మేజర్ న్యూస్ : స్థానికంగా అందుబా టులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని, పెట్టుబడి లేని, మెరుగైన దిగుబడికి అవకాశం ఉన్న సమీకృత ప్రకృతి వ్యవసాయానికి అలవాటు పడేలా రైతుల్లో అవగాహన పెంచాలని ఏడిఏ ఎస్ సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఇంచార్జ్ డిప్యూటీ డైరెక్టర్ పద్మలత అన్నారు. శుక్రవారం మండలంలోని ఉండబండ గ్రామ రైతు వన్నూరు స్వామి పొలంలో డివిజన్ స్థాయి వ్యవసాయ సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై ఏడిఏ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి అవగాహన కల్పించారు. పలు రకాల ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, బీజామృతంతో విత్తన శుద్ధి, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం తయారు చేసే విధానం, అంతర పంటలు, ఎర్ర పంటలు, రక్షక పంటలు వేయడం పట్ల దిశా నిర్దేశం చేశారు. సాగు ఖర్చులు తగ్గించి, మెరుగైన దిగుబడి సాధించే దిశగా వ్యవసాయంలో మార్పు తీసుకురావడమే ప్రకృతి వ్యవసాయం లక్ష్యంగా తెలిపారు. కృత్రిమ ఎరువులు, పురుగు మందులు కలిపే రసాయనాలు కాకుండా ప్రకృతికి అనుగుణంగా వ్యవసాయం చేస్తే ఆహారం యొక్క పోషక సమగ్రత పెంచే వెసులుబాటు ఇందులో ఉందన్నారు. రైతు సేవా కేంద్రం ప్రకృతి వ్యవసాయంపై రైతుల అవగాహన పెంచాలని, నాణ్యమైన దిగుబడులు పొంది, ఆన్లైన్ మార్కె టింగ్ ద్వారా రైతు అధిక ఆదాయం పొందేందుకు అవకాశం ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వ్యవసాయ అధికారులు హెచ్ పెన్న య్య, మధుకర్, ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ ఎం ధనుంజయ, టి ఓ టి నాగరాజు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## 10 కిలోల గంజాయి స్వాధీనం..

▸▸ మొదటి పేజీ తరువాయి

సమయంలో గంజాయి అక్రమ రవాణా, విక్రయం గురించి ఖచ్చి తమైన సమాచారం తో ఆకస్మిక తనిఖీలో చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి, 10 కిలోల గంజాయిని, మూడు చక్ర వాహనాలు, అయిదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు కదిరి డిఎస్పీ తెలిపారు. ముద్దాయిలు కదిరి పట్టణం జామియా మసీదుకు చెందిన అజాజ్, నాగరాజు వీధికి చెందిన షోయబ్, గాంధీనగర్ కి చెందిన ఆర్వాన్, జామియా మసీద్ ప్రాంతానికి చెందిన షేక్ మహమ్మద్ హుస్సైన్,అమీర్ నగర్ కు చెందిన షిగ్ అస్లామ్,ఖాజా నగర్‌కు చెందిన గౌస్ భాషాలను అరెస్టు చేయడం జరిగింద న్నారు. ముద్దాయి అజాజ్ గంజాయిని మహా రాష్ట్రలోని జల్గామ్ జిల్లా ప్రజాపూర్‌లోని వాటర్ టాంక్ ఏరియా లీగల రాజు అనే వ్యక్తి నుండి కొను గోలు చేసి, రైలులో తీసుకొని వచ్చి తన స్నేహితులైన సోయట్, ఆర్వాన్, మహ మ్మద్ హుస్సేన్, అస్లాం, గౌస్ బాష లతో కలిసి కదర టౌన్లో చిన్న చిన్న ప్యా కెట్లలో 200 నుండి 500 రూపా యలకు విక్రయిస్తున్నట్లు డిఎస్పి తెలిపారు.




**అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వండి ప్రజలకు.. డిఎస్పి సూచన**

గంజాయి, నిషేదిత పదార్థాల వినియోగం, రవాణా, విక్రయం చట్ట విరుద్ధమని, ఇటు వంటి కార్యకలా పాలను నిరోదించ డానికి పోలీసు శాఖ కఠిన చర్యలు తీసు కుంటుందని ఏదైనా గంజాయి గురించిన సమాచారం తెలిసి నట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి ప్రజలకు సూచించారు. సమా చారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచు తామని డిఎస్పీ తెలిపారు. సమావేశం లో అప్డేట్ సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై సుమతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా మొదటిస్థానంలో ఉండాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉత్కర్ష్ అభియాన్ కింద ఎంపిక చేసిన గ్రామాల్లో 20 శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టాలని డిటిడబ్ల్యుఓని ఆదేశించారు. జిల్లాలో ఇతర గ్రామాలలో అభివృద్ధి పనులు చేయాల్సి ఉన్నా అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడంలో జిల్లా ముందంజలో నిలిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## నూతన బార్ పాలసీ - లాటరీ ద్వారా ఎంపిక



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రకటించిన నూతన బార్ పాలసీలకు అనుగుణంగా కళ్యాణదుర్గం పరిధిలో కేటాయించడం జరుగుతుందని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ సిఐ డి సోమశేఖర్ తెలిపారు. పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నూతన బార పాలసీలో భాగంగా రూ.35లక్షల లైసెన్స్ ఫీజు దరఖాస్తు ఫీజు రూ.5 లక్షలు చెల్లించవలసి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి లాటరీ ద్వారా ఎంపిక చేసి బార్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు అంతేకాకుండా అదనంగా మరో రెండు గంటలు వ్యాపార సమయం ఉంటుందన్నారు. గతంలో బార్ల వేళలు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటలకు మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. లైసెన్స్ పొందిన వారు 15 రోజుల్లోపు రెస్టారెంట్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఉంటుందన్నారు. మరిన్ని విషయాలకు స్థానిక ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.

## బీబీ జైనబ్బీ అమ్మవారికి చాదర్ బహూకరణ

**మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని బీబీ జైనబ్బీ అమ్మవారి ఉరుసు ఉత్సవాల సందర్భంగా ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, సర్పంచ్ మీనుగ లలిత పంచాయితీ పాలకవర్గం, సిబ్బందితో కలిసి జైనబ్బీ అమ్మవారికి చాదర్ సమర్పించారు. శుక్రవారం సాయంత్రం పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, పాలకవర్గంతో కలిసి పంచాయతీ కార్యాలయం నుంచి దర్గా వరకు చాదర్ తో భారీ ఊరేగింపుగా తరలి వెళ్లారు. మేళ తాళాలు, డప్పు వాయిద్యాల నడుమ ప్రదర్శనగా అమ్మవారి దర్గాకు చేరుకున్నారు. అనంతరం అమ్మవారి సమాధికి చాదర్ తో పాటు పూలమాలలు సమర్పించారు. తదుపరి ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో బీబీ జైనబ్బీ అమ్మవారి సమాధి చెంత ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉరవకొండ నియోజకవర్గ ప్రజలకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వారు తెలిపారు. తదనంతరం చక్కెర చదివింపులు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామాంజనేయులు, చేజాల ప్రభాకర్, వేల్పుల వాసు, పద్మావతి, శర్మాస్, పంచాయతీ సిబ్బంది అబ్దుల్, నరసింహులు, మేస్త్రీలు రామాంజనేయులు, లేపాక్షి, మహేష్, చిన్న రామాంజనేయులు, వన్నూరు సాబ్, జైనుసాబ్, ప్రతాప్, తెదేపా శ్రేణులు శ్రీనివాసులు, కురుబ రమేష్, వడ్డే చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటుడు మంచు మనోజ్ రాకతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కు అభినందనల వెల్లువ

▸▸ మొదటి పేజీ తరువాయి



ప్రాంతం మడకశిర నియోజకవర్గం హేమావతి గ్రామం లో ఎక్కడ అనే రీతిలో దైవ దర్శనం విజయవంతం కావడంపై స్థానిక నాయకుల ఆనందానికి హద్దులు లేకుండా ఈ విషయంపై మండల మరియు హేమావతి గ్రామ తెలుగుదేశం పార్టీ మరియు గ్రామ ప్రజల తరపున హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారాజు,ఆలయ కమిటీ చైర్మన్ కరే గౌడ్ మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ సదానంద కుమార్ స్వామి, జయకుమార్, తిప్పజ, కృష్ణమూర్తి, ఓంకార స్వామి, శివకుమార్, తిప్పేస్వామి దయానంద గోపి యాదవ్ రంగస్వామి కో కన్వీనర్ మంజు తారక్ చెన్నప్ప శివన్న గౌడప్ప, గౌడ రంగప్పసదానందతర నాయకు లు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, గుండుమల చంద్రప్ప, టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహా మూర్తి, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, డీలర్ సంఘ అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, తహసిల్దార్ లక్ష్మీనరసింహం, ఆర్ఐ విన్సెంట్ పాల్ తదితరులతో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తగ్గుపర్తి గ్రామంలో ఎయిడ్స్ నివారణ కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నివారణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు సర్పంచ్ మౌనిక, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో తగ్గుపర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏపీ ఎస్ ఏ సి ఐ ఈ సి పోస్టర్ల ఆవిష్కరిస్తూ ప్రతి ఒక్కరికి అందించడం జరిగింది. ఐ ఈ సి ఇంటెన్సిఫైడ్ క్యాంపెన్ హెచ్ఐవి/ ఎయిడ్స్ పై, సుఖ వ్యాధులు, క్షయ వ్యాధి, డ్రగ్స్ మాదక ద్రవ్యాల పైన అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, ఎయిడ్స్ రాకుండా ఎలాంటి జాగ్రత్త తీసుకోవాలి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, చిన్నచూపు లేకుండా సమాజంలో ఎలా కలిసి జీవించాలి, ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, చెడు వ్యసనాలు డ్రగ్స్, మాదక ద్రవ్యాల అలవాటు వద్దని చెప్పడం, అలాగే కండోమ్ యొక్క ఉపయోగం గూర్చి, ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏ అర టీ మందులు, ఏపీ ఎస్ ఏ సి ఎస్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ, సర్పంచ్ మౌనిక, గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి శంకర్, వెల్ఫేర్ అసిస్టెంట్ అనిల్, సచివాలయం సిబ్బంది ఏఎన్ఎం కవిత, నికిత మాస్ ఎడ్యుకేషన్ స్టాప్ ఔట్రిచ్ వర్కర్ లక్ష్మి, పరమేశ్వర పీర్ ఎడ్యుకేటర్స్, అంగన్వాడి కార్యకర్తలు అలివేలమ్మ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆ సచివాలయం అంతా జగన్మోహనం

మొదటి పేజీ తరువాయి

ఊడిగం చేసేందుకు సైతం బరితెగించారనడానికి ఇంతకంటే మరో రుజువు ఏమి కావాలి వైసీపీ సానుభూతిపరులు వద్ద తమ మనోగతాన్ని వెల్లడిస్తున్నట్లుంది. కూటమి ప్రభుత్వంలో నెలకొన్న అలసత్వాన్ని క్యాష్ చేసుకున్న సచివాలయ సిబ్బంది డ్యూటీలు మరచి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు మండల వ్యాప్తంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. విధులకు ఎవరు వస్తున్నారు? ఎవరు పోతున్నారు! కూడా తెలియని పరిస్థితి అక్కడ ఏర్పడింది. ఆ కార్యాలయంలో ఒకరిద్దరు తప్ప మిగతా సిబ్బంది అలా వచ్చేసి దుమ్మా కొట్టి వెళ్తున్నారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇది బత్తలపల్లి మండలం పోట్లమర్రి సచివాలయంలో నిత్యం దర్శనమిస్తున్న తీరు

### అందరికీ కనిపించేలా..... వైయస్ జగన్ కరపత్రాలు.....

పోట్లమర్రి సచివాలయంలోకి వెళితే.... మొదట కనిపించేవి వైయస్ జగన్ సంబంధించిన వివిధ పథకాలే.. అవి కూడా కార్యాలయంలోకి అడుగు పెట్ట గానే మొదట జగన్ ఫోటోతో కూడిన స్పందన బోర్డు, మరొకటి ఆపు బాబు నీ నాటకం... జగనన్నే మా నమ్మకం అనే బోర్డు తాటికాయంత అక్షరాలతో కనిపిస్తాయి. ఆ బోర్డులో వేలాది కరపత్రాలు ఇప్పటికీ భద్రంగా దాచి ఉంచారు. మళ్లీ వైసిపి గవర్న మెంట్ రాకుండా పోతుందా అన్న నమ్మకంలో ఉద్యోగులు ఉన్న ట్లుంది. అందుకే తమ విధులు మరచి కరపత్రా లకు కాపలాగా ఉంటున్నారోమోననిపిస్తోంది అక్కడ పరిస్థితిని బట్టి చూస్తే. సిబ్బంది వాళకంచూస్తే పాండవుల వనవాసం జమ్మిచెట్టుపై విల్లంబులు గుర్తుకొస్తాయి.

### ఎప్పుడొస్తారో.. ఎప్పుడు వెళ్తారో..

విధులు పట్ల అక్కడ సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఉదయం అలా వచ్చి హాజరు వేసి అక్కడ నుంచి జారుకుంటారు. వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు.. అక్కడ సిబ్బంది కనిపించకపోవడంతో.. ఎదురుచూసి వేశారి పోయి.. తిరుగు ముఖం పట్టే పరిస్థితి అక్కడి గ్రామస్తులకు ఏర్పడుతుంది.




గ్రామాల్లో అంటే నిత్యం తెల్లారిగానే పనుల కోసం వెళ్లే పేద ప్రజలు.. సచివాలయ లో నెలకొన్న పనుల కోసం నిరీక్షించే పరిస్థితి ఏర్పడుతోంది. దీనికంతటికి కారణం సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్య ఫలితం. అక్కడ సిబ్బంది డ్యూటీలు మరిచి ఇతర వ్యాపకాలపై వెళ్తుండడంతో ప్రజలకు మాత్రం కష్టాలు తప్పడం లేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోప భూయిష్టంగా ఉండడం వల్లే సచివాలయ సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాటగా తయారయ్యారన్న విమర్శలు మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి.

### వైసీపీ సేవలు పరితపిస్తూ వారి కోసమే పని చేస్తూ..

సచివాలయ సిబ్బంది ఇప్పటికీ అధిక శాతం మంది ఉద్యోగులు వైసీపీ సేవలో పరితపిస్తున్నారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. వైసీపీకి అనుకూలంగా ఉండే స్థానికులు గాని మరి ఎవరైనా వచ్చారంటే ఆగమేఘాలపై పనులు చేస్తున్నారన్న విమర్శలు కూడా లేకపోలేదు. అదే కూటమి ప్రభుత్వానికి చెందిన అభిమానులు వస్తే మాత్రం మాటలతోనే సరిపుచ్చుతూ పనులు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారన్న ఆవేదన అవర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా పోట్లమర్రి సచివాలయ సిబ్బందిపై కూటమి అధినాయకులు గాని అధికారులు కానీ చర్యలు తీసుకోకపోతే సిబ్బందిపై తిరగబడే పరిస్థితి తలెత్తక మానదు.

### మందులు భద్రపరచడంలో ఇప్పటికే చివాట్లు..

రోగుల ఆరోగ్యం పదిల పరిచాలని భావించిన ప్రభుత్వం వాటిని ప్రతిష్టాత్మకంగా తీసుకొని సచివాలయాలకు మందులు సరఫరా చేస్తున్నాయి. ఇక్కడ సిబ్బంది నిర్లక్ష్యంగా పారవేయడంపై జిల్లా కలెక్టర్ తో పాటు, ఆరోగ్యశాఖ అధికారులు సీరియస్ గా పరిగణిస్తున్నారు. మందులు నిర్లక్ష్యంపై ఉన్నతాధికారు సిబ్బందిపై సో కాజ్ నోటీసులు ఇవ్వనున్నారు.

## రాయదుర్గం గ్రామీణ సీఐకు ఘన సన్మానం చేసిన తెదేపా నాయకులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకట రమణకు ఇటీవలే స్వత ంత్ర దినోత్సవం సందర్భం గా ఉత్తమ పోలీస్ అధికారిగా రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందు కున్న విషయం విధితమే.. ఈ నేపథ్యంలో మండలంలోని కల్యం గ్రా మానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ మండల కార్యదర్శి వాల్మీకి తిప్పేస్వామి , డీలర్ బంకు పరమేశ్వర, కొత్తూరు బ్రహ్మానంద రెడ్డి, ధనంజయ తదితరులు ఆయన కార్యాల యంలో శుక్రవారం సీఐను కలిసి పూలమాలలతో శాలువాతో ఘనంగా సత్కరించారు.. అనంతరం తిప్పేస్వామి మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న సీఐ వెంకటరమణకు ఉత్తమ ప్రశంస పత్రం అందుకోవడం సంతోషదగ్గ విషయమని ఆయన సేవలను తిప్పేస్వామి కొనియాడారు.

## మండల స్థాయి రైతు సేవా కేంద్రం సిబ్బంది సమావేశం...

మండల వ్యవసాయ అధికారి శుభకర్..



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల రైతుసేవ వ్యవసాయ కేంద్రం నందు గ్రామ సచివాలయ రైతు సేవ కేంద్రంసిబ్బందితోసమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగామండల వ్యవసాయఅధికారి సిబ్బందికి రైతులకు సూచనలు సలహాలు తెలియజేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను రైతులకు తెలపాలని సూచించారు.ఈ పంట, వ్యవసాయ యంత్ర పరికరాల సర్వే గురించి, మండల కేంద్రం యందు రైతులకు లభించు ఎరువుల గురించి అదేవిధంగా ప్రస్తుతం రైతులకు అవసరమగు ఎరువులు ఇండెంట్ గురించి రైతు సోదరులకు తెలియజేయవలెనని సిబ్బందికి తెలియజేశారు. ఈ సమావేశం నందు మండల వ్యవసాయ అధికారి శు భకర్ వ్యవసాయ విస్తరణ అధికారులు రాఘవేంద్ర, దిలీప్ మండల రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నేడు మట్టి వినాయక విగ్రహాల తయారీ పోటీలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గంటలకు శారదా మున్సిపల్ ఉన్నత పాఠశాల, అనంతపురము లో మట్టి వినాయక విగ్రహాల తయారీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కాలుష్య నియంత్రణ మండలి ఇంజినీర్ తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలనుంచి 6 వతరగతి నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనుటకు అర్హులని, విగ్రహాల తయారీకి అవసరమైన బంకమట్టిని, నీటిని సమకూర్చుతామని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాల వల్ల, వాటి అలంకరణలో వాడుతున్న కృత్రిమ రంగుల వల్ల నీటి కాలుష్యం, నేల కాలుష్యం జరిగి పర్యావరణ విధ్వంసానికి దారితీస్తోందని, కాబట్టి చిన్నారులలో పర్యావరణ స్పృహ ను పెంచి, పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాల వాడకాన్ని పెంచే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.

## అక్కర జూనియర్ కళాశాలలో "డ్రగ్స్ వద్దు బ్రో



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. ఐ.జి.పి , రవికృష్ణ, ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు అధికారి పర్యవేక్షణలో అనంత పురం పట్టణంలోని సోములదొడ్డి రోడ్ లో గల అక్కర జూనియర్ కళాశాలలో "డ్రగ్స్ వద్దు బ్రో" అనే ప్రధాన నినాదంతో గంజాయి, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ సెల్ అనంతపురం ఇన్ఛార్జి బి.హనుమంతు గారు (సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకం వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను వివరించి, ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం గంజాయి/డ్రగ్స్ వాడకం, రవాణా, విక్రయం పై కనీసం 6 నెలల నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్షలు మరియు లక్షల రూపాయల జరిమానాలు విధించబడతాయి అని స్పష్టం చేశారు.

## మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించండి



పామిడి, మేజర్ న్యూస్ : పామిడి మండలంలో చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలు మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని మండల తహసీల్దార్, ఎంపీడీవో పంచాయతీ ఈవో తెలిపారు. మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావర ణాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో మండల స్థాయి అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను పర్యావరణానికి హాని కలిగించకుండా జరుపుకోవాలని విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించాలని ప్రజలకు తెలిపారు. రసాయనలతో చేసిన విగ్రహాలలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినియోగం వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని విగ్రహాలు తయారీలో ఉపయోగించే జిప్సం, సల్ఫర్, మెగ్నీషియం మరియు సున్నం వాటి రసాయనాలు అత్యంత ప్రమాదకరం ఇవి సాధారణంగా నీటిలో త్వరగా కరగవని వాటి ప్రభావం మనుషుల పైన కాకుండా మొక్కలు జంతువులపై కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. రసాయనాలు కలిగిన నీటిలో ఉపిరితిత్తుల సమస్యలు, కంటి సమస్యలు మరియు వినియోగంతో పి ఓ పి తో చేసిన వినాయక విగ్రహాల బదులు మట్టితో చేసిన వినాయక విగ్రహాలు పూజించాలని మండల స్థాయి అధికారులు సూచించారు. ఈ విషయంపై అవగాహన కల్పించడంతో పాటు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో వరమహాలక్ష్మి వ్రతం



రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని హటే శ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసం చివరి శు క్రవారం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరి మహిళా మండలి అధ్వర్యంలో వరమహాలక్ష్మి వ్రతం భక్తిశ్రద్ధలతో జరిగింది. స్వకులసాలి సమాజ సత్రంలో నిర్వహించిన వ్రతం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శారదాదేవి ట్రస్ట్ నిర్వాహకులు స్వామి అర్చనానంద మరియు వారిశిష్య బృందం అమ్మవారి కీర్తనలు, భజనలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి కుంకుమార్చన జరిపారు. మహామంగళహారతి గావించి తీర్థప్రసాదాలు అందజేసి, అన్నదానం గావించారు. ఈ కార్యక్రమం లో మహిళా మండలి అధ్యక్షురాలు కాంభ్లే విమల, ఉపాధ్యక్షురాలు కేఆర్ చంద్రకళ, ప్రధాన కార్యదర్శి హెబ్బే సరస్వతి, కమిటీ సభ్యులు, పలువురు మహిళలు స్వకులసాలి సమాజ అధ్యక్షులు సఫారి వెంకటేశులు, సంయుక్త కార్యదర్శి జిన్నె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే కాపు నియామకం



ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు చెప్పిన మాజీ ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులుగా రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయ కులు కాపు రామచంద్రారెడ్డి ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ శుక్రవారం నియమితులు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి నూతన ఉపాధ్యక్షులు, మాజీ రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర అధ్యక్షులు పివిఎల్ మాధవ్ లకు కృతజ్ఞతలు తెలియపరుస్తూ , భారతీయ జనతా పార్టీ నన్ను గుర్తించి, నాపై అపూర్వ నమ్మకంతో రాష్ట్రస్థాయిలో స్థానం కల్పించిన బిజెపి సీనియర్ పార్టీ. అధిష్టానం నిర్ణయించిన ప్రకారంగా పార్టీ బలోపే తానికి శక్తివంచనీయ లేకుండా అహర్నిశలు కృషి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేస్తానన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

## భోగేశ్వరునికి ప్రత్యేక పూజలు



పామిడి, మేజర్ న్యూస్ : పామిడి పట్టణంలోని ప్రసిద్ధి గాంచిన పురాతన, స్వయంభోగ వెలసిన భోగేశ్వర స్వామికి శ్రావణమాసం శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా అర్చకులు మాట్లాడుతూ భోగేశ్వరుడికి ప్రత్యేక పూజలు ప్రతి సోమవారం అంగరంగ వైభవంగా జరుగును. భక్తదులు పెద్ద ఎత్తున పాల్గొని పలు రకాల అర్చనలు, అభిషేకాలను దేవాలయం ప్రధాన అర్చకులైన రాము, చంద్రమౌళి, అనిల్ కుమార్ స్వాములచే చేయించుకున్నారు. తదనంతరం భోగేశ్వర భజన మండలిచే భజనలు గీతాలాపన గావించారు. దేవాలయమంతట భక్తాదులతో కిక్కిరిసిపోయినది. వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గ్రామదేవత ఆలయంలో చండీయాగం



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పిలో గ్రామ దేవత కుందుర్పమ్మదేవి ఆలయంలో శుక్రవారం చండీయాగం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మరియు ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి, ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొని దేవి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గ్రామ అర్చకులు దాసరి బాబు దేవిఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది పాల్గొన్నారు.

## మానవసేవయే- మాధవసేవ

మెగాస్టార్ పుట్టినరోజును పురస్కరించుకొని అన్నదానం




గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన, సేవా తపనకు ప్రతీక, పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ కొణిదెల చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకొని, ఆయన సేవాస్ఫూర్తితో గుంతకల్లు మండల అధ్యక్షుడు పురుషోత్తం ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ బహుళార్ధ సాధక కేంద్రం అమృత వర్షిని బాల కళ్యాణ ఆశ్రమంలో బాలల కోసం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

## 36 కోట్ల విద్యార్థులకు..


# మోసం బ్రో.. జరభద్రం!?

- రూ. కోట్లు సాయం చేసేవానికి ఒక్కొక్కరితో రూ. వేలు అవసరమా?
- ఆన్లైన్ దరఖాస్తు ఓపెన్ చేస్తే చెల్లించుకోవాల్సిందే
- ఏ లెక్కన తీసుకున్నా ఇచ్చేవారే కోటీశ్వరులుగా
- సైబర్ యంత్రాంగం దృష్టి పెట్టాలంటున్న పలువురు ప్రముఖులు

గొర్రె కసాయి వాడిని నమ్మినట్లుగా వేపకాయంత వెర్రి ఉన్న ప్రతివోడు గోరంత తెలివి ఉన్నోడిని గొప్పగా చూపిస్తూ కోటీశ్వరుడినీ చేస్తున్నాడట. అవును మీరు వింటున్నది నిజమే. ఉదాహరణకు ఈ ఒక్కటి ఆలకించండి అమాంతం అర్థమైపోతుంది మీకే.. ఈ మధ్యన ఈ వారం రోజుల కిందటే అనంత నగరం కాదు జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా కూడా పలు ప్రధాన కూడళ్లలో కనబడుతోంది ఓ డిజిటల్ హోర్డింగ్. దాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే దేశవ్యాప్తంగా 1000 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున వెయ్యి మందికి అనగా దాదాపు రూ. 10 కోట్లు ప్రైజ్ మనీ కింద నేషనల్ లెవెల్ సర్టిఫికెట్ తో అందిస్తామంటూ కనబడుతుంది. అయితే అసలు విషయం అక్కడే దాగి ఉంది. కేవలం ఒక వెబ్సైట్ మాత్రమే ( ఇండియా 1000. ఓ ఆర్ జి) అందులో పొంపరిచారు.




టచ్ చేస్తే ఇదో భారీ మోసానికి రంగం సిద్ధం




**అనంతపురం, మేజర్ న్యూస్:** ఆ వెబ్సైట్ ఓపెన్ చేసి ఆ ప్రైజ్ మనీకి దరఖాస్తు చేసుకోవాలంటే మాత్రం ప్రైవేట్, కార్పొరేట్ విద్యార్థులైతే ఆన్లైన్ చేసుకునేటప్పుడే ఒక్కొక్కరు రూ.1000 చొప్పున, అదే ప్రభుత్వ విద్యార్థులైతే రూ. 250 చెల్లించుకోవాల్సిందే. ఈ లెక్కన దేశవ్యాప్తంగా మన భారత దేశ జనాభా 1.46 బిలియన్స్ లో చదువుకునే విద్యార్థులు 30 కోట్ల మందికి పైగానే ఉన్నారు. ఈ లెక్కన ఆ ప్రైజ్ మనీకి ఆ తప్పుడు సమాచారం ఆధారంగా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది విద్యార్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఏ విధంగా తీసుకున్న కోట్లాదిమంది దరఖాస్తు చేసుకునేటప్పుడే అదే ప్రైవేట్, కార్పొరేట్ అయితే రూ. 1000, ప్రభుత్వ అయితే రూ,250 చొప్పున చెల్లించుకుని ఆ రూ,లక్ష ప్రైజ్ మనీ అందిస్తామని చెప్పే వారినే విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులే కనీస అవగాహన లేక( వాస్తవాలు తెలుసుకోకుండా పబ్లిసిటీ ఇచ్చే సోషల్ మీడియా కూడా ఇందులో బాధ్యులే) కోటీశ్వరులను చేస్తున్నారన్నమాట.

### ప్రలోభాలకు గురిచేసి సోషల్ మీడియాతో ప్రచారాలు

ఊరు పేరు లేకున్నా సాయం చేస్తున్నట్లుగా కొందరు సోషల్ మీడియాను ప్రలోభాలకు గురి చేసి వారి ద్వారా విస్తృతంగా ఇండియా 1000 స్కాలర్స్ అనే విషయాన్ని ప్రచారాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిసింది. ఈ మోసపూరిత ప్రకటనను దేశవ్యాప్తంగా విద్యార్థులందరికీ చేరేలా చేసి ఒక్క దరఖాస్తు లోనే రూ. కోట్లు సంపాదించాలనే ఆలోచనతో ఒక దొంగల టీమ్ పన్నాగం పన్నినట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.

### ఆ విద్యార్థులకు ఆ పల్లె ఆదర్శమా?

అనంతనగరంలో వేసిన ఆ డిజిటల్ హోర్డింగ్స్ ఎలా ఏర్పడ్డాయి, ఎవరు ఏర్పాటు చేశారు అని 'మేజర్ న్యూస్' కూపి లాగగా ఓ విద్యార్థి పేరు తెరపైకి వచ్చింది. ఆ విద్యార్థి చదువుకున్నది ఎక్కడో కాదు ఆ పల్లె సారు కళాశాలలోనేనటా. ఆ విద్యార్థికి ఆయనతోపాటి మరికొందరికి సైతం ఆ పల్లె సారే ఆదర్శమట. ఆ పల్లె సార్ గురించి పెద్దగా అనంత వాసులకు చెప్పాల్సిన అవసరం లేదు. రూ.600 జీతానికి ఓ కళాశాల పనిచేసిన పల్లె రాజకీయంగా సేవ చేస్తానని రూ, పదివేల కోట్ల ఆస్తులకు పైగానే సేవ్ చేసుకోవడమే ఆ విద్యార్థులకు ఆదర్శమైనట్లుగా ముందుకు వెళ్తున్నారని తెలిసింది.

### ఊరు పేరు లేకుండా భారీ మోసానికి రంగం సిద్ధం?

మనకు ఊరు పేరు ఉంది. దరఖాస్తు చేసుకునేటప్పుడు దరఖాస్తు రుసుముతో పాటు మన విద్యార్హత చిరునామాను కూడా పొందు పరుస్తాము. అయితే విద్యార్థులు దరఖాస్తు రుసుమును స్వీకరిస్తున్న, మనకు ఉపకారం ప్రైజ్ మనీ ఇస్తామని చెబుతున్న వారి చిరునామా, ఊరు పేరు ఎక్కడ లేకపోవడమే ఇక్కడి కొసమెరుపు. ఇచ్చేవారు ఎవరో తెలియదు, ఎందుకు ఇస్తారో కూడా తెలియదు, ప్రైజ్ మనీ కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో వారి వెబ్ సైట్ లో వారి ఎలాంటి చిరునామా లేకపోవడం చూస్తే విద్యార్థులను మోసం చేయడమే లక్ష్యంగా ఇది ఒక భారీ మోసానికి రంగం సిద్ధం చేసుకున్నట్లుగా కనబడుతుంది. ఈ విషయంపై దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు ఆందోళన చెందుతున్నారు. గతంలోనే పలు మోసాలను మనము గమనించాము బిట్కాయిన్, లుక్కు కాయిన్ అంటూ లక్షలాది మంది అమాయక ప్రజలను కొందరు ప్రబుద్ధులు ఎలాంటి చిరునామా లేకుండా మోసం చేశారు. అలాంటి మోసల్లో ఇది కూడా ఒకటనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సైబర్ క్రైమ్, దర్యాప్తు నిఘా సంస్థలు కాసింత దృష్టి పెట్టి విచారణ జరిపి ఈ భారీ మోసానికి ఆదిలోనే అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

### అనంతలో ఆఫీసు.. దేశవ్యాప్తంగా ఆన్లైన్లో వసూళ్లు

ఇండియా 1000 స్కాలర్స్ కు సంబంధించి "మేజర్ న్యూస్" ఆరాలో మరో విషయం తెలుగులోకి వచ్చింది. వీరి ఆఫీసు చిరునామా ధర్మవరం కనగానపల్లిలో ఉన్నట్లుగా సమాచారం పొందుపరిచారని తెలిసింది. అయితే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న వీరు దేశవ్యాప్తంగా వెయ్యి మందికి లక్ష రూపాయలు చొప్పున ప్రైజ్ మనీ ఎలా సాధ్యపడుతుందో మీరు అర్థం చేసుకోండి, ఇందులో ఏ పాటి మోసం దాగి ఉందో. ఇప్పటివరకు వీరు ఆన్లైన్ దరఖాస్తు పేరుతో ఎంత వసూలు చేశారు, ఎవరికైనా ప్రైజ్ మనీ ఇచ్చారా, అసలు వీళ్ళు ఎవరు, ఎవరెవరు కలిసి ఎక్కడి నుండి ఈ పనులు చేస్తున్నారు అన్న మొత్తం వివరాలు మరో కథనంలో "మేజర్ న్యూస్" వివరించే ప్రయత్నం చేస్తుంది.

---

## ధర్మకర్త మండలికి దగ్గుపాటి సౌభాగ్య దరఖాస్తు

**మండలి చైర్మన్ అవకాశం కల్పిస్తే ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : బిజెపి మహిళా నేత దగ్గుపాటి సౌభాగ్య**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ ధర్మకర్తల మండలిలో పాలకమండలి చైర్మన్ గా అవ కాశం కల్పిస్తే దేవాలయ అభివృద్ధి తోపాటు భక్తులకు మరిన్ని విస్తృత సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని బిజెపి మహిళా నేత దగ్గుపాటి సౌభాగ్య అన్నారు. శుక్రవారం ధర్మక ర్తల మండలిలో అవకాశం కల్పించాలని కోరుతూ దగ్గుపాటి సౌభాగ్య సంబంధిత దరఖాస్తును శుక్రవారం దేవాలయ కార్యనిర్వాహణాధి, కారి సాకేరమేష్‌బాబుకు సమర్పించారు. ఈ సందర్భంగా సౌభాగ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా రాజకీయ, సామాజిక రంగాల్లో మహిళల పాత్ర మరింత బలోపేతం చేసినట్లు గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రేరణతోనే ఒక మహిళ నేతగా పాలక మండలి చైర్మన్ హోదాలో దేవాలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందిస్తానన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు. అంతకు మునుపు దగ్గుపాటి సౌభాగ్య బిజెపి శ్రేణులతో కలిసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని, స్వామి ఆశీర్వచనం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దగ్గుపాటి శ్రీరామ్, సంధి రెడ్డి నారాయణస్వామి, మాలపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన కన్వీనర్లను ప్రకటించిన అధిష్టానం



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు, సి డబ్ల్యూ సి మెంబెర్ డాక్టర్ రఘువీరా రెడ్డి ఆశీస్సులతో, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ టి వెంకట నరసింహులు సూచనలతో కళ్యాణదుర్గం నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీలను ప్రకటించడం హర్షణీయం. కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంభూపాల్ మాట్లాడుతూ పట్టణ అధ్యక్షులుగా మాల ఈశ్వర్ ప్రసాద్, కళ్యాణదుర్గం రూరల్ మండల అధ్యక్షుడి గా దురదకుంట తిమ్మరాజు, కంబదూరు మండల కమిటీ అధ్యక్షుడిగా చెన్నంపల్లి మధుసూదన్, కుందుర్పి మండల కమిటీ అధ్యక్షుడిగా మద్రిస్వామి, శెట్టూరు మండల కమిటీ అధ్యక్షుడిగా ములకలేడు గోవిందప్ప, బ్రహ్మసముద్రం మండల కమిటీ అధ్యక్షుడిగా యర్రగొండాపురం గొల్ల కృష్ణమూర్తి ని నియమిస్తూ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఉత్తర్వులు జారీ చేయడమైనది. ఈ మండల కమిటీ అధ్యక్షులుగా ఎంపికైన వారికి పేరు పేరున శుభాకాంక్షలు తెలిపారు. వీరు కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలను, రాహుల్ గాంధీ, షర్మిల రెడ్డి చేస్తున్న పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీ పటిష్టత కోసం కష్టపడతారని, ఆశిస్తున్నామని తెలియజేశారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు



లేపాక్షి,మేజర్ న్యూస్: లేపాక్షి మండల పరిధిలోని నాయనపల్లి పంచాయతీ ఉప్పర పల్లి గ్రామంలో వెల సిన గంగమ్మ దేవా లయం, నందు ఉప్పరపల్లి గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వ రంలో తీర్థ ప్రసాదాలు అందుకుని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ, వెంకటరత్నమ్మ, నారాయణస్వామి , జడ్పీటీసీ బాణాల శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లీలావతి , నాయనపల్లి మాజీ సర్పంచ్, తిప్పన్న, కల్లూరు సర్పంచ్, ప్రభాకర్, గంగప్ప, , కగ్గాలప్ప, గంగాధ రప్ప, గోవిందప్ప, వై, రామాంజి, మంజు నాథ్, బి..అంజి, నరసింహప్ప, రాజు, బి, గోవిందప్పు, వార్డు మెంబర్ ఆదినారా యణ, డ్రైవర్ రామాంజి, ఎం, రామాంజి, తిమ్మప్ప, దుర్గన్నగారి నాగరాజు, బంగారు నాగరాజు, ఆనంద్, రవి, టీ నారాయణ స్వామి, గొర్ల రామాం జి, స్టూడియో అశ్వే తప్ప, లక్ష్మి నరసప్ప, గుర్రప్పగారి నాగరాజు, జె.అంజి, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూఏ పరీక్షా ఫలితాలు విడుదల..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో జులై నెలలో నిర్వహించిన పరీక్షలు ఎంటెక్ రెండవ సెమిస్టర్ (ఆర్ 21) రెగ్యులర్, సప్లిమెంటరీ, ఎం టెక్ ఒకటవ, మూడవ, సెమిస్టర్ (ఆర్ 21) సప్లిమెంటరీ, ఎం.ఫార్మసీ రెండవ సెమిస్టర్ (ఆర్ 21) రెగ్యులర్, సప్లిమెంటరీ, ఎం ఫార్మసీ ఒకటవ, మూడవ సెమిస్టర్ (ఆర్ 21) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎక్జామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎం. అంకారావు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జేఎన్టీయూఏ వెబ్ సైట్ ను సంప్రదించాలని తెలిపారు.

## వైద్య చికిత్సల కోసం ఆర్థిక సహాయం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని స్వచ్ఛంద సంస్థలు, ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ మరొకసారి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. అనంతపురం లోని ఒక ప్రైవేట్ స్కూల్లో పనిచేస్తున్న టీచర్ కటారు జగదీష్ నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కాలు విరగడం, మెదడులో రక్తం గడ్డకట్టడం వల్ల ప్రస్తుతం సాయి నగర్ 1 క్రాస్ నందు ఉన్న నాగ సహారి ఆస్పత్రి లోని ఐ సి యు అత్యవసర చికిత్స పొందుతున్నారు. ఆ కుటుంబానికి సహాయం అందించాలని శ్రీ ఆదరణ సేవా ట్రస్టు సామాజిక మాధ్యమం వాట్సాప్ ద్వారా విషయాన్ని తెలిపారు. వివిధ సంస్థలు, ఫ్రెండ్స్, సొసైటీ,మన ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ సహాయ సహకారాల ద్వారా సేకరించిన రూ. 52,300 లను స్వయంగా ఆసుపత్రికి వెళ్లి తాడిమర్రి లాల్ బాషా, ముంతాజ్, షకీలుద్దీన్ బాధితుని భార్యకు అంజలి కి అందజేశారు. సహాయం అందించిన ప్రతిదాతకు, ట్రస్ట్ సభ్యులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



తనకల్లు,మేజర్ న్యూస్ :మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు అభిమానుల సందడి తో మండల పరిధి లోని కొక్కంటి క్రాస్ లో శు క్రవారం ఉత్సా హంగా నిర్వహిం చారు. టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచు కున్నారు. అనంతరం తనకల్లు 30 పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు.కార్య క్రమంలో మెగాస్టార్ చిరంజీవి యువత అధ్యక్షుడు కొట్టి కిశోర్, ఉపాధ్యక్షులు రమేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కె.వి.ర మణ, టిడిపి నాయ కులు సోంపల్యాం నాగభూషణ ,జనసేన పార్టీ సీనియర్ నాయ కులు ముని కుమార్, పలవర శ్రీనివాసులు, బాగేపల్లి అశోక్, కిశోర్, హరీష్,నవీన్, శ్రీనాథ్, చిరంజీవి అభిమానులు పెద్దసం ఖ్యలో పాల్గొన్నారు.

## గురుగుంట్ల గ్రామంలో పర్యటించిన బిజేపి నాయకులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని గురుగుంట్ల గ్రామంలో బిజేపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంటింటికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ప్రజలకు వివరించినట్లు బిజేపి మండల అధ్యక్షులు ఓబిరెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గత 11 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు. . కేంద్ర ప్రభుత్వం నుంచే వచ్చే ప్రతి పథకం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మానవతి వెంకటయ్య ,మల్లెల శ్రీనివాసులు,మదిరేపల్లి నరేష్ పాల్గొన్నారు.

# ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ తనిఖీ

**– డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి నాగమద్దయ్య, అసిస్టెంట్ ప్రొఫెషన్ ఎక్సైజ్ సూపర్డెంట్ నరసింహ**



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో ఉన్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను జిల్లా డిప్యూటీ కమీషనర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి నాగమద్దయ్య అదేవిధంగా సత్య సాయి జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహ శుక్రవారం మడకశిర స్టేషన్ ను తనికి చేసి రికార్డ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ లో నూతన బార్ పాలసీ నోటిఫికేషన్ విడుదల చేసారన్నారు. ప్రభుత్వం బార్లలో అమ్మకాల సమయ వేళలను కూడా పెంచుతూ నిర్ణయించారన్నారు.. ఈనెల 26 వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ లో అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.. సెప్టెంబరు 1 2025 నుంచి కొత్త బార్ పాలసీ అమల్లోకి రానుందని అదేవిధంగా ప్రభుత్వం బార్ పాలసీలో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. అందులో భాగంగా మడకశిర కు ఒక బార్ ఏర్పాటుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఈ సందర్భంగా బుధవారం నోటిఫికేషన్ జారీచేసి, 30న లాటరీ నిర్వహించనున్నారని వారు తెలిపారు. సాధారణ బార్లకు జనాభా ఆధారంగా రూ.35 లక్షలు చొప్పున లైసెన్స్ ఫీజులు నిర్ణయించారని, గత బార్ పాలసీలో వేలం విధానం వల్ల చాలా ప్రాంతాల్లో లైసెన్స్ ఫీజు రూ.కోటి దాటిందన్నారు. ఈసారి ఒకే లైసెన్స్ ఫీజు ఉండేలా లాటరీ విధానం తీసుకొచ్చారని. దరఖాస్తు రుసుం గతంలో మూడు కేటగిరీల్లో రూ.5లక్షల నుంచి .10 లక్షలు ఉండగా, ఇప్పుడు అందరికీ ఒకే విధంగా 5లక్షల రూపాయల రుసుమును చెల్లించాల్సి ఉంటుందన్నారు. బార్ వ్యాపారంలోకి కొత్తవారు రావాలనే ఉద్దేశంతో ప్రతి బార్‌కు నాలుగు దరఖాస్తులు తప్పనిసరి చేసారని లైసెన్స్ ఫీజు ఆరు విడతల్లో చెల్లించే వెసులుబాటు కూడా కల్పించారని వారు తెలిపారు. బార్ల పని వేళలను ఉదయం 11 నుంచి రాత్రి 11 వరకు కాకుండా ఉదయం 10 నుంచి రాత్రి 12 గంటల వరకు మార్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళి కిషోర్, సబ్ ఇన్స్పెక్టర్ శంకర్, బార్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భగ్గు మన్న హుస్సేనాపురం

# టిడిపి కార్యకర్త.. ఎంపీపీల ఘర్షణ

**– కార్యకర్తపై భౌతిక దాడులు చేయడం సబబేనా?.. అంటూ ప్రశ్నించిన టిడిపి నాయకులు**



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియో జకవర్గంలో ప్రశాంతతకు మారుపేరు. చిలమత్తూరు మండ లం వీరాపురం పంచాయతీ చుట్టూ కొండలు, చెట్లు మధ్య ఎప్పుడూ ప్రశాంత వాతావరణంలో హుస్సేన్ పురం ఉంటుంది. 2024 లో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఉన్నట్టుండి ఒక్కసారిగా టిడిపి, వైసీపీ నాయకులు మధ్య అలజడి చెల రేగింది. అలజడిలో ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసుకున్నారు. ఈ రాజకీయ అలజడి చెలరేగడంతో ఒక్క సారిగా గ్రామం అంతా ఉక్కిరిబిక్కిరిగా మారింది. ఈ అలజడి చెలరేగి దాదాపు సంవత్సరం పైబడి కావస్తోంది. ఇప్పుడు ప్రశాంతంగా జీవిస్తున్నాం అనుకున్న సందర్భంలో శుక్రవారం ఆ గ్రామ వాసి శివ, టిడిపి నాయ కుడు బాబు రెడ్డి, ఎంపీపీ పురుషోత్తం రెడ్డి ఇరువురి మధ్య ఘర్షణ జరగడం ఒకరిపై ఒకరు విరుచు కుపడ్డారు. శివ, బాబు రెడ్డి ఇరువురు పొలం వద్ద నుంచి వస్తుం డగా.. ఎంపీపీ పురు షోత్తం రెడ్డి మార్గ మధ్యంలో ఉండి శివ కుటుంబీకులపై దూషించడంతో వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఘర్షణ ను అడ్డుకు నేందుకు ప్రయత్నం చగా నీతో పనిలేదు నీతో ఎప్పుడో ఎలిమి నేట్ చేయాలని చూసాం.. ఇంకోసారి మా మీదకు వస్తే ఏదో ఒకటి చేస్తామని ఎంపీపీ అన్నారని, ఎంపీపీ తో తనకు ప్రాణహాని ఉందని టిడిపి కార్యకర్త బాబు రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. దీంతో రెచ్చిపోయిన ఇరువురు ఆసుపత్రి పాలయ్యారు. ఈ నేపథ్యంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాస్, ఎస్సీ కార్పొ రేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, జడ్పిటిసి మామ నాగరాజు యాదవ్, తదితరులు మాట్లాడుతూ కార్యకర్తలు జోలికి వస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరిస్తూ.. భౌతిక దాడులు చేయడం మానుకోండి.. కార్యకర్తల జోలికి వస్తే ఉపేక్షించేది లేదని ఘాటుగా హెచ్చరించారు. సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళండి అభివృద్ధి వైపు అడుగులు వేసేలా చూడండి, అంతేగాని కక్షలు, భౌతిక దాడులు, కుళ్ళు కుతంత్రాలు మానుకో వాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డీసీఎంఎస్‌లో జెడిఏ తనిఖీలు

**– యూరియా పంపిణీపై ఆరా**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని డీసీఎంఎస్ గోడౌన్ ను జిల్లా వ్యవసాయ శాఖ జెడిఏ ఉమామహేశ్వరమ్మ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్లో ఉన్న యూరియా నిల్వలు, రైతులకు పంపిణీ పై వివరాలను అక్కడ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిసిఎంఎస్ చైర్మన్ , మార్క్ఫెడ్ డిఎం, వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖరీఫ్ ప్రారంభమైన మే నుంచి ఇప్పటివరకు యూరియా రైతులకు పంపిణీ పై వివరాలను జెడిఏ ఆరా తీశారు. అందుబాటులో ఉన్న యూరియాను రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డిఎం పిన్నేశ్వరి, వ్యవసాయ శాఖ ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్, రూరల్ ఏవో వెంకట కుమార్, డిసిఎంఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సినీ హీరో మంచు మనోజ్‌కు ఘన సన్మానం



మడకశిర మేజర్ న్యూస్: నియోజకవర్గ పరిధిలోని హేమావతి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ ఎంజేరు సిద్దేశ్వర స్వామిని శు క్రవారం దర్శించుకోవ డానికి విచ్చేసిన సినీ హీరో మంచు మనోజ్ ను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ సినీ హీరో మంచు మనోజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో తేరు కూడలి నందు శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు కాయగూరలు చంద్ర టైలర్ శివ, అనిల్ సుంకు మహేష్ కేసాపురం సింగల్ విండో ప్రెసిడెంట్ బాబయ్య మగ్గం చంద్ర లక్ష్మీనారాయణ మన్సూర్ జనసేన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# అనుమతులు లేకుండా పాఠశాలను ఎలా ఏర్పాటు చేస్తారు?

**- వీటిపై ప్రశ్నిస్తే మా పైనే దాడులు చేస్తారా?**
**- ఫీనిక్స్ గ్లోబల్ పాఠశాల యాజమాన్యంపై ప్రైవేట్ పాఠశాలల యూనియన్ ఫైర్**






**బత్తలపల్లి మేజర్ న్యూస్:** ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలను తుంగలో తొక్కుతూ నూతన పాఠశాలను ఏర్పాటు చేశారు... ఇదేమని ప్రశ్నిస్తే మా పైనే దాడులు దౌర్జన్యాలకు దిగుతారా అంటూ ఫీనిక్స్ గ్లోబల్ పాఠశాల యాజమాన్యం పై బత్తలపల్లి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఫైర్ అయింది. శుక్రవారం స్థానిక మండల కేంద్రమైన బత్తలపల్లిలో విద్యాధరి, విజేత, విజ్ఞాన భారతి ,జ్యోతి స్కూల్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అంతా కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యం వేధింపుల పై తమ ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు. అనుమతులు లేని విషయాన్ని తాము డిఇఓ, ఎంఈఓ ,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీంతో మాపై పగబట్టిన గ్లోబల్ పాఠశాల యాజమాన్యం కొంతమంది వ్యక్తులను ఏర్పాటు చేసుకుని మా పాఠశాలలపై దాడులకు పాల్పడుతున్నారని వారు వాపోయారు. కొన్ని సంఘాలను ముందు పెట్టి తమను మానసికంగా ఇబ్బందులు చేస్తున్నారని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఆర్టిఐ పేరుతో మమ్ములను చిత్రహింసలు గురి చేస్తూ మా నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని యాజమాన్యం పేర్కొంది. ఇప్పటికీ అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తూ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.అనుమతి లేకుండా నిర్వహిస్తున్న గ్లోబల్ పాఠశాలను సీజ్ చేసిన తిరిగి యధావిధిగా కొనసాగిస్తున్నారని వారు పేర్కొన్నారు . బత్తలపల్లి లో ఎన్రోల్ అయినా విద్యార్థులను వేరే జిల్లాలో ఉన్న యూడీసీలో ఎన్రోల్ చేస్తున్నారని అదేవిధంగా ఆ పాఠశాల నడుపుతున్న స్కూల్ బస్సు కూడా నిబంధనలకు విరుద్ధంగా ఉందన్నారు. అనుమతులు లేని పాఠశాలలో పిల్లలను చేర్చవద్దని పాఠశాలల యాజమాన్యం విన్నవించింది. ఇప్పటికే గ్లోబల్ పాఠశాలను రెండుసార్లు సీజ్ చేసిన పైరవీలతో తిరిగి పాఠశాల తెరుస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్లోబల్ పాఠశాలకు పూర్తిస్థాయి అనుమతులు లభించే వరకు శాశ్వతంగా మూసివేయాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం కోరారు

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలి

**- పరిష్కారంలో చూపడంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలి**
**- సచివాలయ సిబ్బందికి ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచన**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలని.. అందులో ఎక్కువగా మీ పాత్రే ఉందని సచివాలయ సిబ్బందితో ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారం కోసం ఆయన 2వ రోజు కూడా సచివాలయాలకు వెళ్లారు. పట్టణంలోని 21, 27,32,34 సచివాలయాలకు టీడీపీ నాయకులు అర్జీలతో వెళ్లారు. ఇందులో 27వ సచివాలయానికి శ్రీరామ్ స్వయంగా వెళ్లి.. ప్రజలు ఇచ్చిన అర్జీల గురించి చర్చించారు. ఇందులో సంక్షేమ పథకాలకు సంబంధించి.. చిన్న చిన్న కారణాలతో అర్హులకు పథకాలు అందకపోవడం గురించి మాట్లాడారు. వీటిని వెంటనే సంబంధిత పత్రాలు అప్ లోడ్ చేసి.. పథకాలు వచ్చేలా చూడాలన్నారు. ముఖ్యంగా ఇళ్లు, ఇంటి పట్టాలు, చేనేతల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, పింఛన్లు వంటి దరఖాస్తులు ఎలాంటి తప్పిదాలు లేకుండా అప్ లోడ్ చేయాలన్నారు. అర్హులకు ఎక్కడా అన్యాయం జరగకూడదన్నారు. సచివాలయ స్థాయిలో పరిష్కారమయ్యే అర్జీల బాధ్యత మీదేనన్నారు. హౌస్ మ్యాపింగ్ కు సంబంధించి త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు ప్రతి అర్జీ విషయంలో జవాబుదారీగా ఉండాలన్నారు. ఏ అర్జీని ఎవరి వద్దకు తీసుకెళ్తే.. పరిష్కారం అవుతుందనేది స్పష్టంగా చూడాలని శ్రీరామ్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సందా రాఘవ, మహేష్ చౌదరి, ఫణి కుమార్, పురుషోత్తం గౌడ్, బొట్టు కృష్ణ, కిరోసిన్ పోతులయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవాతో రాయలసీమ రైతుల కలలు సాకారం

**- తాగు, సాగు నీటి సమస్య శాశ్వత పరిష్కారం**
**- మంత్రి సత్య కుమార్ యాదవ్**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** వ్యవసాయ ఆధారిత రైతుల జీవితాలలో వెలుగు నింపడానికి, కరువు సీమ సస్య శ్యామలం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన హంద్రీనీవా కాలువ నిర్మాణం కారణంగా సాగు, తాగునీటి సమస్యలు శాశ్వ తంగా పరిష్కారం అవుతాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎనుముల వారిపల్లి సమీపాన గల హంద్రీనీవా కాలు వ వద్ద గంగపూజ నిర్వహించి, తూము ద్వారా చెరువులకు నీటిని విడుదల చేశారు. ఈ సంద ర్భంగా సత్య కుమార్ యాదవ్ మాట్లాడు తూ రాయలసీమ రైతాంగం నాలుగు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న హంద్రీనీవా కాలువ నిర్మాణ పను లు నేటికీ 80 శాతం పూర్తి అయ్యాయని అన్నారు. హంద్రీనీవా కాలువ నిర్మాణం కార ణంగా కరువు సీమ ప్రజల సాగు త్రాగునీటి సమస్య తీరుతుంద న్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల కుటుంబాలకు తాగునీరు లభిస్తుంద న్నారు. ముదిగుబ్బ మండలంలో అన్ని చెరువులకు, వైవిఆర్ రిజర్వాయర్ కు హంద్రీనీవా నీటిని అందించడం జరుగు తుందన్నారు. ప్రస్తు తం ఐదు తూముల ద్వారా 17 చెరువు లకు జీరో పాయింట్ 652 టిఎంసిల నీటిని అందించడం జరుగు తుందని, తద్వారా చెరువుల ఆయకట్టు కు నీరు లభిస్తుంది అన్నారు. త్వరలో మండలంలోని అన్ని చెరువులకు నీరు అందిస్తామన్నారు. తద్వారా మండలం సస్యశ్యామల మవుతుందన్నారు. 17 చెరువులకు 45 రోజులలో హంద్రీనీవా నీటిని నింపడం జరుగుతుందన్నారు. ధర్మవరం నియోజక వర్గ రైతాంగ అభివృద్ధి కోసం ఫార్మర్ ప్రొడ్యూ సింగ్ ఆర్గనైజేషన్ ద్వారా, హార్టికల్చర్ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలను అనుసం ధానించడం జరుగు తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని వాణిజ్య రంగంగా, రైతులను వ్యాపారులుగా తీర్చిదిద్దడానికి వ్యవసాయ ఉత్పత్తులను స్థానికంగా, దేశీయం గా, అంతర్జాతీయంగా విక్రయించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతాంగా అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి సాధ్యం అనే ఆలోచన తో రాష్ట్ర ముఖ్య మంత్రి వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని అందులో భాగంగా పోలవరం, పట్టిసీమ, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులను చేపట్టడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆదినా రాయణ యాదవ్, రాష్ట్ర రైత విభాగ కార్యదర్శి రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, బిజెపి నాయకులు సోముల ప్రకాష్, వైస్ ఎంపీపీ వెంకట్రెడ్డి, ఎంపీటీసీ మంజునాథ్, జడ్పిటిసి తిరుమల సేవే నాయక్. కోట్ల బాబి, నరసింహా యాదవ్, మల్లికార్జున, ఓబిరెడ్డి, బిజెపి మండల కన్వీనర్ అంజన్ రెడ్డి, లీలావతి, హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన బిజెపి జిల్లా కార్యదర్శి



**రొద్దం, మేజర్ న్యూస్ :** పెనుగొండ వై జంక్షన్ నందు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ ని బిజెపి జిల్లా కార్యదర్శి నీరుగంటి వేణుగోపాల్ కలిసి రొద్దం మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థలో ఉన్నదని, ఇక్కడ గతంలో బిల్డింగ్ మంజూరు అయ్యి పునాది స్థానంలోనే నిలిచిపోయినటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలను త్వరితగతిన నిర్మించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలని వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రుమ సెంటర్ కు సిబ్బందిని నియమించాలని, సోమందేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా నిర్మించాలని వినతిపత్రం అందించడం జరిగింది. అదేవిధంగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఆర్ట్స్ క్రాఫ్ట్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ ఆఫ్ జీవో విధానాన్ని రద్దు చేసి ఫుల్ జీవో విధానమును తీసుకువచ్చి వారికి పూర్తిస్థాయిలో వేతనాలు అందించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు తరపున వినతిపత్రం అందించడం జరిగింది. మంత్రి సత్య కుమార్ స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు త్వరలోనే పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ టీచర్స్ యొక్క సమస్యలను పాఠశాల విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకు వెళ్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రొద్దం మండలాధ్యక్షులు కేఈ పవన్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు తొగుట రవిశంకర్, మహదేవ మటమం తిప్పేస్వామి, శ్రీనివాస్ రెడ్డి, రాజు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పెన్షన్లు పంపిణీ చేయాలి

**-ఎంపీడీవో కార్యాలయం వద్ద దివ్యాంగులతో నిరసన తెలియజేసిన వామపక్ష నాయకులు**



**రాప్తాడు మేజర్ న్యూస్ :**తెదేపా కూటమి ప్రభుత్వం అర్హుల పెన్షన్లు తొలగించి దివ్యాం గుల జీవితాలతో చెలగాట మాడుతోందని వామపక్ష నాయకులు కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు . ఎలాంటి షరతులు లేకుండా దివ్యాం గులకు పెన్షన్లను వచ్చేనెల పంపిణీ చేయాలని ఎంపీడీవో కార్యాలయం వద్ద సిఐటియు, వామపక్ష నాయకులు రామాంజనేయులు , పోతులయ్య , రామయ్య ,బాల రంగయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు దివ్యాంగులను పరిశీలించకుండా ఎలా సర్టిఫై చేస్తారని ఇలాంటి వైద్యులను వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా పెన్షన్లను మునుపటిలాగా అందరికీ అందించాలని లేనిపక్షంలో ఎంపీడీవో కార్యాలయంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు అనంతరం ఎంపీడీవో విజయలక్ష్మి కి వినతి పత్రాన్ని అందించారు. ఉన్నతాధికారులకు అప్పీలు చేసి అర్హులకు న్యాయం చేస్తానని ఎంపీడీవో వారికి సూచించారు . ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు కార్యకర్తలు దివ్యాంగులు పాల్గొన్నారు

## ఫర్టిలైజర్స్ షాపుల తనిఖీ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని రుద్రంపేటలో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆగ్రో ట్రేడర్స్ ను మార్క్ ఫెడ్ డి ఎం పెన్నేస్వరి, అనంతపురం వ్యవసాయ అధికారి వెంకట్ కుమార్ శుక్రవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి రైతులకు యూరియా పంపిణీ చేసిన వివరాలు, రికార్డులను పరిశీలించారు. యూరియా రైతులకు అధిక ధరలు విక్రయించారా... కేటాయింపులు మేరకే ఏరియా స్టాక్ నిల్వ చేశారా... అధికంగా నిలువ చేశారా.. అని ట్రేడర్స్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. నిబంధన మేరకే రైతులకు రెండు బస్తాలు చొప్పున యూరియా పంపిణీ చేయాలని ఆదేశించారు.

## పంట నమోదును పరిశీలించిన వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోతుకుంట గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్ పరిశీ లించారు. ఈ సందర్భంగా రైతులకు పలు విషయాలను తెలియజేస్తూ, అందు బాటులో ఉండి పంట నమోదు కార్యక్రమాన్ని గడువు లోపల పూర్తి చేయవలసినదిగా వారు సూచించారు. రైతులు పంట సాగు చేసిన వాటిని నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని వారు తెలిపారు. అలాగే పట్టణంలోని కూర మండల్ ఎరువు దుకాణాన్ని వారు తనిఖీ చేశారు. తదుపరి లైసెన్సులు అనుమతి పత్రాలు ఇన్వాయిసులు భౌతిక నిలువలను వారు పరిశీలించారు. ఎరువుల ధరల పట్టిక ప్రతిరోజు ప్రకటించాలని, రైతులకు ఎంఆర్పి ధరలకే విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ముస్తఫా, తహసిల్దార్ సురేష్ బాబు, సిఎస్డిటి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్ : పద్మ విభూషణ్, మెగాస్టార్ చిరంజీవి 70 వ పుట్టిన రోజును పురస్క రించుకొని శుక్రవారం అఖిల భారత చిరంజీవి యువత, రాష్ట్ర రామ్ చరణ్ యువశక్తి ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని హిందూ పురం రోడ్డులో ఉన్న మాధవ గురుకుల ఆవరణంలో మొక్కలు నాటి, నిరాశ్రిత పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేసిన అనంతరం పిల్లలకు అవసరం అయ్యే నిత్యావసర వస్తువులను అందించారు. ఆపై పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి ఆలయంలో చిరంజీవి పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అఖిల భారత చిరంజీవి యువత కదిరి నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ కుటాల మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమకు మకుటం లేని మహారాజు, ఆపదలో రక్తం అందక ఎవరూ చనిపోకూడదు అనే సంకల్పంతో చిరంజీవి బ్లడ్, ఐ బ్యాంక్ స్థాపించి ఎంతోమంది ప్రాణాలను నిలిపిన ఆపద్బాంధవుడు, అభిమానులను సమాజ సేవకులుగా తీర్చిదిద్దిన మెగాస్టార్ చిరంజీవికి 70 వ పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు మెగా అభిమానుల తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయనకు శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండా లని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రామ్ చరణ్ యువశక్తి సభ్యులు కార్తీక్, రాజేంద్ర, చక్రి, హరీష్ వాల్మీకి, అరవింద్, ఆకుల హరి ప్రసాద్, విష్ణు వర్ధన్, సుదర్శన్, లక్ష్మణ్, తేజ, శ్రీకాంత్, కుమార్, మెగా అభి మానులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు సన్మానం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ సౌజన్య లక్ష్మి కి స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని ఉత్తమ అవార్డు అందుకోవడం జరిగింది. ప్రశంసా పత్రం అందుకున్న తాసిల్దార్ ను శ్రీ సత్య జిల్లా వైయస్సార్ విద్య విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణ్, వారి మిత్రులు పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువ కప్పి సన్మానించారు. మండలంలోని ప్రజలకు మరింతగా సేవ చేయాలని తాసిల్దారును వారు కోరారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



లేపాక్షి, మేజర్ న్యూస్:మండల పరిధిలోని బిసలమానేపల్లి గ్రామంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను గ్రామ యువకులు ఘనంగా నిర్వహించారు. బిసలమానేపల్లి బస్టాండులో చిరంజీవి జన్మ దిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. చిరంజీవి కేవలం సిని మాలకే అంకితం కాకుండా రాజకీయ అరంగేట్రం చేసి ప్రజాసేవ చేసినట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ కృష్ణాచారి, మూర్తి, ప్రభాకర్, వెంకటేష్, గణేష్, నారాయణ స్వామి, మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శిగా పెదబల్లి బాబా



పుట్టపర్తి టౌన్, మేజర్ న్యూస్ :శ్రీ సత్య సాయి జిల్లా ఆటో ట్రాన్స్ పోర్ట్ యూనియన్ సిఐ టియా మూడవ మహా సభలు గురువారం పుట్టపర్తి లోని సిపిఎం కార్మిక కర్షక భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటి యు మూడవ జిల్లా మహాసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పదిమంది కమిటీ సభ్యులు కమిటీ సభ్యులను ఎన్ను కొన్నారు. వీరిలో సిఐ టియా జిల్లా ఆటో ట్రాన్స్‌పోర్ట్ యూని యన్ జిల్లా కార్యదర్శిగా పెదబల్లి బాబా ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, సెటి ఉపాధ్యక్షుడు జి ఎల్ నరసింహులు, సిఐ టియు మున్సిపల్ రంగం జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, జడ్పీ శ్రీనివాసులు, కుళ్లా యప్ప, పైపల్లి గంగాధర, సాకే వెంకటేష్, రఫీ, రామకృష్ణ, సుధాకర్, రామాంజి, అత్తర్ బాబు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



గుడిబండ, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని మడకశిర చిరంజీవి యువత అదేవిధంగా గుడిబండ మండలం చిరంజీవి యువత అధ్యక్షులు ఇటికేపల్లి చిరు ఆధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి ఎస్ఐ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెగా రక్త శిబిరానికి స్వచ్ఛందంగా ముందుకొచ్చిన 70 మంది రక్తదాతలను అదేవిధంగా చిరంజీవి యువత సభ్యులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా చిరంజీవి యువత అధ్యక్షులు చిరు మాట్లాడుతూ, గత 14 సంవత్సరాలుగా చిరంజీవి అడుగు జాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల కోసం పనిచేస్తున్నామని, భవిష్యత్తులో మరెన్నో అధిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ అమలు..

**– జిల్లా ప్రొహిబిషన్ అధికారి గోవిందు నాయక్**



పుట్టపర్తి, మేజర్ న్యూస్: సెప్టెంబర్ ఒకటి నుంచి కొత్త బార్ పాలసీ అమలులోకి రానున్నదని శ్రీ సత్య సాయి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి గోవిందు నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో నూతన బార్ పాలసీ నోటిఫికేషన్ విడుదల చేసారని,ఈ మేరకు శ్రీ సత్య సాయి జిల్లాలో 12 (ధర్మవరం: 03, హిందూపూర్04, కదిరి 03, పెనుకొండ 01 మరియు మడకశిర 01) కొత్త బార్ల ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. బార్లలో అమ్మకాల వేళలను కూడా పెంచుతూ నిర్ణయించడం జరిగిందన్నారు. ఈనెల 26 వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు రూపాల్లోనూ దరఖాస్తు చేసుకునేందుకు గడువుగా నిర్ణయించడం జరిగిందని, 28న ఉదయం లాటరీ ద్వారా లైసెన్సీలను ఎంపిక చేస్తామని, సెప్టెంబరు 1 2025 నుంచి కొత్త బార్ పాలసీ అమల్లోకి వస్తుందన్నారు. బార్ పాలసీలో అనేక మార్పులు తీసుకురావడం జరిగిందని, ఈ మేరకు శ్రీ సత్యసాయి జిల్లాలో 12 బార్లకు ప్రస్తుతం నోటిఫికేషన్ జారీచేయగా, అందులో 10శాతం(01 బార్కు) గీత కులాలకు ప్రభుత్వం కేటాయించింద న్నారు. బుధవారం నోటిఫికేషన్ జారీచేసి, 30న లాటరీ నిర్వహిం చనున్నారని, గీత కులాల బార్లకు 50శాతం లైసెన్స్ ఫీజు ఉంటుందన్నారు. సాధారణ బార్లకు జనాభా ఆధారంగా రూ.35 లక్షలు, రూ.55 లక్షలు, రూ .75 లక్షలు చొప్పున లైసెన్స్ ఫీజులు నిర్ణయించడం జరిగిందన్నారు. బార్ వ్యాపారంలోకి కొత్తవారు రావాలనే ఉద్దేశంతో ప్రతి బార్‌కు నాలుగు దరఖాస్తులు తప్పనిసరి చేసారని, లైసెన్స్ ఫీజు ఆరు విడతల్లో చెల్లించే వెసులుబాటు కూడా కల్పించడం జరిగిందన్నారు. ఇక బార్ల పని వేళలను ఉదయం 11 నుంచి రాత్రి 11 వరకు కాకుండా ఉదయం 10 నుంచి రాత్రి 12 గంటల వరకు మార్పుతూ నిర్ణయం తీసుకున్నారని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ గోవింద నాయక్ ఒక ప్రకటనలో తెలియజేసారు.

# పాఠశాలకు సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలు అందజేత



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని కొండకమర్ల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ కు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి ల చిత్రపటాలను శుక్రవారం ప్రధానోపాధ్యాయులు కృష్ణా నాయక్ కి తెలుగుదేశం పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు జౌలి అల్లాబకాష్ మాట్లా డుతూ ప్రభుత్వం తారతమ్యం లేకుండా అర్హులైన వారందరికీ తల్లికి వందనం డబ్బు లు తల్లుల ఖాతాలలో జమ చేయడం జరిగిం దని, పిల్లలు భవిష్య త్తు బాగుండాలంటే మళ్లీ బాబే రావాలని, స్కూల్ అభివృద్ధి కి ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటామని చెప్పారు. అనంతరం విద్యార్థులకు మిఠా యిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ రవి, గ్రామ కమిటీ అధ్య క్షుడు శంకరయ్య, చింతమానుపల్లి లక్ష్మీపతి నాయుడు, సుధాకర్ నాయుడు, రవూఫ్, సాదిక్ వలి, బొలెరో సీనా, చంద్రా యుడు, భూపతి శీన, బడిసం సురేష్, బేల్దారి నరసింహులు, కలాం, లక్ష్మన్న, వెంకటేష్, తండా భాస్కర, పెయింటర్ కృష్ణ మూర్తి, జనసేన సతీష్, పెయింటర్ నరేంద్ర, శ్రీరాములు టైలర్, గ్యాస్ అబ్దుల్, గండికోట కేశవ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

కదిరి రూరల్, మేజర్ న్యూస్: కదిరి పట్టణ, రూరల్ ప్రైవేట్ పాఠశాలలో అధిక మొత్తంలో వసూలు చేస్తున్న ఫీజులపై చర్య లు తీసుకోవాలని కదిరి ఎంఈఓ చెన్నకృష్ణకు ఎస్ వి ఎస్ఎఫ్ సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల్లోనే టీచింగ్ స్టాఫ్ సరైన విద్యార్హతలు పాటిం చడం లేదన్నారు. కదిరి ప్రాంతంలో ఉన్న పేద మధ్యతరగతి ప్రజల నుండి విద్యను వ్యాపారంగా చేస్తూ వేలాది లక్షలాది రూపాయలు ఫీజులు రూపంలో పుస్తకాల రూపంలో దండుకుం టున్న ఈ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు.సంఖ్యకు మించి విద్యార్థులను అడ్మిషన్లు చేసుకుం టూ వేలాది లక్షలాది రూపాయలను దండు కుంటూ పిల్లలకు సరైన సదుపాయాలు కూడా అందించలేనటువంటి విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర అధ్య క్షుడు బిసి చక్రధర్ యాదవ్,జిల్లా అధ్య క్షులు వాల్మీకి సాయి, బాను, రోహిత్, చరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## టమోటాలు తరలిస్తున్న లారీ బోల్తా



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలో ని దేవిరెడ్డిపల్లి సమీపం లో జాతీయ రహదా రిపై టమాటా లను తలిస్తున్న లారీ శుక్రవారం ఉదయం బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు అన్నమయ్య జిల్లా ములకలచె రువులోని ఒక టమాటా మండీలో లారీ టమాటాను లోడ్ చేసుకొని కదిరి వైపు వెళ్తుంది. అయితే దేవిరెడ్డిపల్లి సమీపంలోని జాతీయ రహదారి పై లారీ వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా లారికి కుక్కల మంద అడ్డు వచ్చాయి. లారీ డ్రైవర్ బ్రేక్ వేయగా. లారీ వేగం నియంత్రణ కోల్పోయి బోల్తా పడింది. ఈ ప్రమా దంలో తమిళనాడుకు చెందిన లారీ డ్రైవర్ కు గాయాల య్యాయి. స్థానికులు గమనించి 108 వాహనంలో గాయపడిన డ్రైవర్ ను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. సంఘటనా స్థలాన్ని పరిశీ లించారు.

## పంచాయతీ బోరు మోటర్‌కు మరమ్మతులు



నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ పంచాయతీ లోని కుటాలపల్లి గ్రామంలో తాగునీటి బోరు బావి మోటర్ స్టార్టర్ మరమ్మతులకు వచ్చాయి. గ్రామస్తులు తాగునీటి సమస్య ఏర్పడిందని సర్పంచ్ రామావత్ భారతి బాయి, పంచాయతీ కార్యదర్శి త్రివేణి దృష్టికి తీసుకురావడంతో.. సర్పంచ్ స్పందించి మోటర్, స్టార్టర్ మరమ్మతులు చేయించి తాగునీటి ఎద్దడి తీర్చడం జరిగింది. దీనితో గ్రామస్తులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆటోనగర్‌లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం ఆటోనగర్లో విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయాలని అక్కడ ప్రజలు కోరడంతో ఆ ప్రాంతాన్ని మున్సిపల్ చైర్మన్ శుక్రవారం పర్యటించారు. వెంటనే ఆరు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం రహదారులు పరిశీలించి త్వరలోనే శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కృషితో ఇప్పటికే విడుదలైన 92.50 కోట్ల రూపాయలతో ఆటోనగర్ లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అలాగే తాగునీటి సమస్య కోసం కొత్తగా పైపులైను కూడా ఇటీవలే వేయడం జరిగిందని నీటి సమస్యకు ఇంకా మెరుగైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.



# నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయండి..

## – జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ నుండి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో కలసి స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర, స్వమిత్వా, ఈపిటిఎస్ డాక్యుమెంట్ అప్‌లోడ్, అన్నాదత సుఖీభవ, ఇ–క్రాప్ బుకింగ్, ఎలక్షన్స్ ఫారం 6, 7, 8 స్టాఫ్ బయో మెట్రిక్ హాజరు వివిధ అంశాల పై ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, నియోజకవర్గాలు, మండలాల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రటరీ లు, మండల వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ప్రతి హెచ్ఓడి ఇపిటిఎస్ లాగ్ ఇన్ అయ్యి కరెక్ట్ డేటాను అప్లోడ్ చేయాలని, ఐఇపిటిఎస్ లో డేటా అప్ లోడ్ చేయడం లో ఏమైనా ఇబ్బందులు ఉంటే సిపిఓ ను సంప్రదించాలన్నారు. ఎలక్షన్ పార్మ్6,7,8 సంబంధించి ఈఆర్ఓ లు, బియల్ఓ ల సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు అప్ లోడు చేసేలా ఆర్డిఓలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిఎస్ డబ్ల్యూఎస్ స్టాఫ్ బయో మెట్రిక్ హాజరు పెంచాలని, ఈ క్రాప్ కు సంపాందించి ఈకెవైసి పెండింగ్ లేకుండా విఆర్ఓ లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి చేయాలన్నారు. గ్రామ, పట్టణంలోప్రతి రోజు ఇంటింటి నుండి చెత్త సేకరించాలని దీనిపై పంచాయతీ సెక్రటరీ లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒక్కసారి తప్పనిసరిగా ఓవర్ హెడ్ టాంక్స్ ను క్లినింగ్ చేసి క్లోరినేషన్ చేయాలని, పైపులు లీకేజీ లేకుండా చూడాలని, వర్షాల వల్ల దోమలు అభివృద్ధి చెందకుండా పాగింగ్ చేయాలని, పబ్లిక్ టాయిలెట్స్ వద్ద నీటి సరాఫరా తో పాటు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గాల, మండలాల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామ, మండల స్థాయిలో చేపట్టవలసిన పనుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిర్దేశించిన లక్ష్యాలు పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ. విజయ కుమార్, డిపిఓ సమత, ఇంచార్జి డిఆర్ఓ. సూర్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

# సామాన్య మహిళల్ని నమ్మి బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి

## – ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఫలితమే
## – స్త్రీ నిధి రుణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
## – కనగానపల్లి మండలంలో 513మందికి రూ.4.46కోట్ల రుణాలు అందజేత



**రాప్తాడు మేజర్ న్యూస్** : సామాన్య మహిళలను నమ్మి బ్యాంకులు కోట్ల రూపాయలు నిధులు ఇస్తున్నాయంటే.. అది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన కృషి ఫలితమేనని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శుక్రవారం కనగానపల్లి మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆమె స్త్రీ నిధి రుణాలు అందజేశారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఒక పండుగ వాతావరణంలో ఈ రుణాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏతో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కనగానపల్లి మండలంలోని 513మంది స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.4.46కోట్ల రుణాలకు సంబంధించిన మెగా చెక్కును ఎమ్మెల్యే సునీత మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళను.. తమ కాళ్ల మీద తాము నిలబడటమే కాకుండా కుటుంబాల్ని పోషించే స్థాయికి తీసుకొచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబే నన్నారు. ఆ రోజు ఆయన డ్వాక్రా సంఘాలను తీసుకుని రాకపోతే.. మహిళల పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. ఈ రోజు మహిళలు స్వయంగా వ్యాపారంతో పాటు ఇతర వాటిలో రాణిస్తున్నారన్నారు. ఎవరికైనా బ్యాంకులు రుణాలు ఇవ్వాలంటే అంత తొందరగా నమ్మరని.. కానీ డ్వాక్రా సంఘాలకు ఏమాత్రం ఆలోచించకుండా కోట్ల రూపాయలు రుణాలు ఇస్తున్నారన్నారు. ప్రస్తుతం రుణం తీసుకున్న ప్రతి మహిళ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతే కాకుండా క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. గ్రూపులు ఎక్కడా ఢీఫాల్ట్ లో పడకుండా చూసుకోవాలన్నారు. ఇప్పుడు రూ.4.46కోట్ల రుణాలు తీసుకున్నారని.. ఇది 20కోట్లకు చేరేలా మహిళలు రాణించాలన్నారు. మహిళల కోసం ఈ ప్రభుత్వం ఎన్నో చేస్తోందని.. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు వంటివి అందిస్తున్నామన్నారు. తాజాగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కూడా కల్పించారన్నారు. దీనిపై ప్రతి మహిళ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. త్వరలోనే ఆడబిడ్డ నిధి పథకం కూడా అమలవుతుందని.. ఇందుకు సంబంధించిన సర్వే కూడా జరుగుతోందన్నారు. అలాగే 50ఏళ్లకే పింఛన్ ఇచ్చే పథకం కూడా అమలు చేస్తారని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. అనంతరం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వివిధ సమస్యల పరిష్కారంపై అధికారులు నాయకులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ నాయుడు ,ఎంపీటీసీ భాస్కర్ ,మండల కన్వీనర్ యాతం పోతులయ్య ,తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఖాద్రి నృసింహాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రత వేడుకలు

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీమద్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం శ్రావణ మాస నాలుగవ శుక్రవారం ఆలయ అధికారుల ఆధ్వర్యంలో సామూ హిక వరలక్ష్మి వ్రత కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుంది. అందులో భాగంగానే శుక్రవారం స్వామివారి కల్యాణ వేదిక నందు శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను విశేషంగా అలంకరించి కొలువు తీర్చారు. అమ్మవారి మూర్తుల ఎదుట వరలక్ష్మి వ్రత కార్య క్రమాన్ని అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహించగా.. పట్టణం తోపాటు వివిధ గ్రామాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో వరలక్ష్మి వ్రత పూజల్లో పాల్గొనడం జరిగింది. ఆలయ అధికారులు పూజలలో పాల్గొన్న మహిళలకు పూజా సామాగ్రిని అందజేశారు. ఆలయ అర్చకులు వ్రత వేడుకల్లో పాల్గొన్న మహిళలకు పూజలు చేయిస్తూ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ వరలక్ష్మీ అర్థం చేయడం వల్ల అష్టలక్ష్మిలకు పూజల సమానమని తెలిపారు. వరలక్ష్మి అమ్మవారికి పూజలు చేయడం వల్ల అష్టైశ్వ ర్యాలు, సంపద, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం వంటి లభిస్తాయని , కుటుంబమంతా సుఖ సంతోషాలతో ఏడాది పొడవున ఉంటారని మహిళ భక్తుల విశ్వాసం. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి , ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# అనంత అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు ముందుకు రండి

## – జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లాలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 61వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా అన్ని శాఖల వారు ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 2020 – 23 పాలసీలో 2 యూనిట్లకుగాను 2 లక్షల 60 వేల 716 రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. స్టాండప్ ఇండియా పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గల వారికి విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్డిఎంని ఆదేశించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభమైన సందర్భంగా జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డిని అభినందిస్తూ, కొత్త టెక్నాలజీతో యువతకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**ప్రతి పౌరునికి ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది**
**- ఆర్డీవో మహేష్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని, ప్రతి పౌరునికి ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటుకు సంబంధించిన పలు విషయాలపై వారు సలహాలు, సూచనలు తెలియజేశారు. తదుపరి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమస్యలకు పరిష్కారాన్ని కూడా వారు తెలియజేశారు. అనంతరం ఆర్డిఓ మహేష్ మాట్లాడుతూ ప్రస్తుతం నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాలలో 295 పోలింగ్ బూతులకు గాను 295 మంది బిఎల్ఓ లను నియామకం చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ సంబంధిత ఓటర్ల గురించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు, ఇతర సమస్యల గురించి రాజకీయ పార్టీ ప్రతినిధులతో చర్చించడం జరిగిందన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు నూతన ఓటరు నమోదు కొరకు ఎన్ వి ఎస్ టి యాప్, లేదా ఓటర్ హెల్ప్ యాప్ ను ఉపయోగించుకొని ఓటర్ను నమోదు చేసుకుని అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి బిఎల్ ఏజెంట్ల జాబితాలు తొందరగా ఆర్డిఓ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఈశ్వరయ్య, సీనియర్ అసిస్టెంట్ రాఘవరెడ్డి, సిబ్బంది రాజకుమార్ తోపాటు వైయస్సార్, బిజెపి, సిపిఎం, జనసేన, కాంగ్రెస్, నవతరం పార్టీ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజించి, పర్యావరణాన్ని రక్షించండి

**- ఎంపీడీవో సాయి మనోహర్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని రక్షించాలని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మట్టి గణపతిని పూజించే కరపత్రాలను, ఎంపీడీవో, అధికారులు, సిబ్బంది నడుమ విడుదల చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ "మట్టి గణపతి ముద్దు – రంగుల గణపతి వద్దు" అన్న నినాదాన్ని వారు తెలిపారు. మట్టి గణపతి భవిష్యత్ తరాలకు కూడా ఎంతో మంచిగా ఉంటుందని, అదే రంగుల గణపతి విగ్రహాలలో వివిధ రకాల రసాయన మిశ్రమములు కలిసి ఉంటాయని, దీని ద్వారా పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుందని, భవిష్యత్ తరాల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని కావున సమన్వయంతో కార్యాలయంలోని అధికారులు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మన మీద ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో అబ్దుల్ నబి, ఏపిఓ సుధాకర్ సిబ్బంది సుబ్రమణ్యం వెంకటేష్ చౌదరి, ఎన్ ఆర్ ఈజీఎస్ సిబ్బంది, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక దిగుబడిని పెంచుకోండి

**- ఏజీఎం ప్రదీప్**



కుందుర్పి, మేజర్ న్యూస్ : అన్ని మహిళా సంఘాల్లోని సభ్యులు సకాలంలో బ్యాంకు రుణాలను చెల్లించి మీ ఆర్థిక దిగుబడిని పెంచుకోవాలని కెనరా బ్యాంక్ ఎటిఎం ఆర్ఎం ప్రదీప్ సూచించారు. మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో క్లస్టర్ కోఆర్డినేటర్ శివన్న అధ్యక్షతన సీసీలకు మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు రుణాలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కెనరా బ్యాంక్ ఎటిఎం ప్రదీప్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక ఎదుగుదల కోసం ఎలాంటి పూజిత లేకుండా బ్యాంకులో విరివిగా రుణాలు అందిస్తున్నాయని వాటిని మహిళా సంఘాల సభ్యులు తీసుకుని వాటి ద్వారా వారి ఆర్థిక స్థితిగతులు మెరుగు పరుచుకుంటూ సకాలంలో బ్యాంక్ అప్పులను చెల్లించాలన్నారు. బ్యాంకు తేరా తీసుకున్న రుణాలను వ్యక్తిగతంగా కాకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మహిళలు వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలను సకాలంలో చెల్లించే సంఘాలకు ఎలాంటి షూరిటీ లేకుండా రూ.20లక్షలు రుణం అందించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ మండల సమైక్య సభ్యులు, ఆనిమేటర్లు, ఐకెపి క్లస్టర్ కోఆర్డినేటర్లు, కుందుర్పి కెనరా బ్యాంక్ మేనేజర్ జ్యోతిరావు, మహిళలు పాల్గొన్నారు.

# బ్యాంకులో సౌకర్యాలను మెరుగుపరచండి

**ఏజీఎంకి విన్నవించిన గ్రామ ప్రజలు**

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో ఉన్న కెనరా బ్యాంకులో సౌకర్యాలను మెరుగుపరచాలని అనేకమంది మండల ప్రజలు కెనరా బ్యాంక్ ఏజీఎం ప్రదీప్ కుమార్ కు విన్నవించారు. శుక్రవారం బ్యాంకును ఆకస్మికంగా తనిఖీ చేయడానికి వచ్చిన ఏజీఎం ప్రదీప్ కుమార్ వచ్చారు. పలువురు మండల ప్రజలు ఆయన్ని కలిసి మండల కేంద్రంలో ఉన్న ఏకైక బ్యాంకులో లక్షలాదిమంది ఖాతాదారులు ఉన్నారని క్రాప్ లోన్లతో పాటు వివిధ రకాల లోన్లు కలిగిన ఖాతాదారులు ఉన్నారు. వారందరి సౌకర్యం బ్యాంకులో రెండు కౌంటర్లను ఏర్పాటు చేయాలని, బ్యాంకు పాస్ బుక్ ప్రింటింగ్ మిషన్, ఏటీఎంతో పాటు డిపాజిట్ మిషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆయనకు విన్నవించారు అందుకు ఆయనగా సానుకూలంగా స్పందించినట్లు మండల ప్రజలు తెలిపారు.



## అర్హులైన దివ్యాంగులకు
# పెన్షను అందించండి

**- శ్రీ సాయి ధర్మాంబా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు లలిత, కార్యదర్శి నాగార్జున**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అర్హులైన దివ్యాంగులకు పెన్షన్ను అందించాలని శ్రీ సాయి ధర్మాంబా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు లలిత కార్యదర్శి నాగార్జున లు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులకు తిరిగి యధావిధిగా పెన్షన్లను కొనసాగించుటకై తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గంగా దివ్యాంగుల సర్టిఫికెట్స్ రీ వెరిఫికేషన్ పూర్తి కావడం జరిగిందని, అందులో అర్హులైన దివ్యాంగులు కూడా ఉన్నారని, కానీ ఆ దివ్యాంగులను అణహర్గా గుర్తించడం పద్ధతి కాదని తెలిపారు. కావున నిజమైన అర్హులను గుర్తిస్తూ, అర్హులు కాని వారిని తొలగిస్తూ, దివ్యాంగులందరికీ పెన్షన్లు యధా విధంగా పంపిణీ చేయాలని వారు తెలిపారు. స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ విచారణ జరిపి వికలాంగులకు న్యాయం చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనిత, లావణ్య, లీలావతి, నాగేష్, పర్వీనా, అనిల్, ప్రేమలత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## గణితం, సైన్స్ ఫెయిర్ పోటీల్లో దుర్గం విద్యార్థుల ప్రతిభ

**-అభినందించిన పాఠశాల కమిటీ, అధ్యాపకులు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని సరస్వతి విద్యామందిరం విద్యార్థులు గణితం, సైన్స్ ఫెయిర్ లలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచి, ఈనెల 21,22వ తేదీల్లో ప్రొద్దుటూరులో జరిగిన రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరచిన సరస్వతి విద్యామందిరం విద్యార్థులను కమిటీ అధ్యక్షులు పొరాళు ధనార్జున ఆధ్వర్యంలో గురువారం కమిటీ సభ్యులు, అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు ధనార్జున మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో మోడల్ బెస్ట్ అండ్ టైప్స్ ఆఫ్ ఫోర్సెస్ లో ఎన్. హర్షిత, మోడల్ బెస్ట్ ఆపరేషన్ లో వైష్ణవి, అగ్రికల్చర్ లో గీత ప్రథమ స్థానాల్లో విజయం సాధించి ప్రశంసా పత్రంతో పాటు మెమొంటోలు అందుకోవడం హర్షణీయమన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించేలా విద్యార్థులను తీర్చి దిద్దిన అధ్యాపకులను కూడా ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విద్యామందిరం ప్రధానాచార్యులు రాజేశ్వరి, ఆచార్యులు చంద్రకళ, మహాదేవి, భవాని, శిల్ప, శృతితో పాటు సమితి కార్యదర్శి నీలకంఠ, పాఠశాల కార్యదర్శి శివకుమార్, కోశాధికారి సాంబమూర్తి, సహాయ కార్యదర్శి తుకారాం పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్** గ్రామాల్లో పత్తి మొక్కజొన్న పంటలను పరిశీలించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన కారణంగా వచ్చిన వర్షాల ప్రభావం పంటల పైన ఏ విధంగా ఉందని గమనించారు. పత్తిలో కొన్ని చోట్ల పూత రాలడం మరికొన్నిచోట్ల కాయ కుళ్ళు గుర్తించడం జరిగింది. పత్తిలో ఒక ఎకరాకు 20 కేజీల యూరియా, 10 కేజీల పొటాష్ ను వేయడం వలన పంట సాధారణ స్థితికి వస్తుందని తెలిపారు. అలాగే పూత రాలడాన్ని 200 లీటర్లలో 400 గ్రాముల బోరాన్ మరియు 40%ఎశ్రీ% ప్లానోఫిక్స్ మందుని కలిపి స్ప్రే చేస్తే పూత, పిందె రాలడాన్ని అరికట్టవచ్చు అని శాస్త్రవేత్తలు తెలిపారు. రైతులందరూ కేవలం పురుగుల మందుల ద్వారానే గులాబీ రంగు పురుగు యొక్క ఉధృతిని నివారించలేమని తెలియజేస్తూ లింగాకర్షణ బుట్టలు ఒక ఎకరానికి 20 చొప్పున 35 రోజుల పంటనుండే పొలంలో పెట్టుకుని గులాబి రంగు పురుగును సామూహికంగా కట్టడి చేయవచ్చని తెలిపారు తెల్ల దోమ పచ్చ దోమ తామర పురుగు వంటి రసం పీల్చే పురుగులను పసుపు మరియు నీలం రంగు జిగురు అట్టల ద్వారా అరికట్టవచ్చని తెలియజేశారు రైతులందరూ తేమ శాతం తగ్గిన వెంటనే కృషి చేయాలని తెలిపారు. రసం పీల్చే పురుగులను నుండి పంటను కాపాడేందుకు ఫ్లోనికామీడ్ అనే పురుగుల మందును 60 గ్రాములు చొప్పున ఒక ఎకరానికి వాడవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు మండల వ్యవసాయ శాఖ అధికారి మునికృష్ణ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కిషోర్ రెడ్డి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ వేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

### గత వైసిపి పాలకుల పాలనలో విచ్చలవిడిగా భూకబ్జాలు

### కళ్యాణదుర్గం అభివృద్ధి నా ముఖ్య లక్ష్యం - ఎమ్మెల్యే సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధి చెందటానికి మాస్టర్ ప్లాన్ వేసుకొని పని చేయాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు మున్సిపాలిటీ అధికారులకు సూచించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే సురేంద్రబాబు అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైఎస్ఆర్సిపి నాయకులు విచ్చలవిడిగా దౌర్జన్యాలు, భూకబ్జాలు చేశారన్నారు. పట్టణంలోని ఒక్కొక్క స్థలానికి ముగ్గురు నలుగురు అమ్ముకోవడం ఇలాంటి కార్యకలాపాలు గత వైసీపీ నాయకులు చేశారని, అలాంటి వ్యక్తులను దూరం పెట్టి, కళ్యాణదుర్గం అభివృద్ధికి ప్రతి పౌరుడు సహకరించాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధి చెందడానికి మాస్టర్ ప్లాన్ వేసి 2047సంవత్సరం వరకు మాస్టర్ ప్లాన్ అవగాహన సలహాలు తెలుసుకోనందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలోని క్రీడా మైదానం కోసం కేంద్ర ప్రభుత్వం నుండి 184 కోట్లతో పట్టణానికి శాశ్వత తాగునీరు పరిష్కరిస్తామన్నారు. పట్టణంలో ఇంటర్నల్ రహదారులతో పాటు ప్రధాన రహదారులు ఔట్ రింగ్ రోడ్లు ఏర్పాటుకు ప్రణాళిక తయారు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో అరకొరగా అభివృద్ధి చేసి పట్టణాన్ని నాశనం చేశారని ఆయన మండిపడ్డారు. పట్టణంలోని స్థానికులు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ప్రభుత్వానికి సహకరించడంతో డ్రైనేజీ పనులు తుది దశలో వచ్చాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇతర మంత్రుల దృష్టికి కళ్యాణదుర్గం అభివృద్ధి కొరకు నాయకులతో కలుస్తానన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో శ్రీరామ్ రెడ్డి తాగునీటి కార్మికులకు రెండేళ్లుగా జీతాలు ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 25 కోట్లు రూపాయలు జీతాలు అందించామన్నారు. రాబోయే రోజుల్లో ఏలాంటి ఇబ్బంది చెందకుండా ప్రతి ఇంటికి నీరు అందించేందుకు ముఖ్యమంత్రి 182 కోట్ల రూపాయలను నిధులను కేటాయించారన్నారు. రాష్ట్రంలో రాబోయే 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు బాధ్యత రహితంగా పనిచేయాలని ఆయన సూచించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలు నన్ను నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, మార్కెట్ యాడ్ చైర్మన్ లక్ష్మీదేవి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్, మార్కెటింగ్ యాడ్ వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వికలాంగుల పింఛన్లను కూటమి ప్రభుత్వం తొలగించడం దుర్మార్గం

### కళ్యాణదుర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రామ్ భూపాల్

### అర్హులైన పింఛన్ లబ్ధిదారులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

### కాంగ్రెస్ ఇంచార్జ్ రాంభూపాల్



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : నియోజకవర్గం వ్యాప్తంగా అర్హులైన పింఛన్ బాధితులు తమ జిపిఆర్ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ 73865 66233 చేసి సమాచారం అందిస్తే వారి పట్ల నిలబడి పోరాటాలు చేసి న్యాయం చేయించేలా చూడడానికి సిద్ధమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అర్హులైన వికలాంగులు, వృద్ధులకు కుంటు సాకులతో పెన్షన్లను తొలగించే విధానం మానుకోవాలని కళ్యాణదుర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాంభూపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాకి వీడియో విడుదల చేశారు. ప్రతిపక్షంలో అనేక వాగ్దానాలను ఇచ్చిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఓవైపు అందరికీ పెన్షన్లు ఇస్తున్నామని చెబుతూ మరోవైపు తొలగించడం దుర్మార్గమన్నారు. అర్హులైన వారికి పింఛన్లను తొలగించే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అర్హులైన వారందరికీ తమ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. రెండు మూడు దశాబ్దాలుగా తీసుకుంటున్న పెన్షన్ లబ్ధిదారులకు కుంటి సాకులతో అర్హులు కాదని నోటీసులు పంపిస్తుండడాన్నీ తీవ్రంగా తప్పుపట్టారు. లబ్ధిదారులు ఎవరూ కూడా పింఛన్ డబ్బులను పెంచమని ఆనాడు చెప్పలేదని అయితే రాజకీయ లబ్ధి కోసం ప్రస్తుత సీఎం చంద్రబాబు పింఛన్లు పెంచి మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా పింఛన్లను తొలగించాలన్న నిర్ణయం సహేతుకం కాదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా జరుగుతున్న దివ్యంగుల పోరాటానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని, నిన్న అనంతపురం కలెక్టరేట్ ఎదురుగా ఒక దివ్యాంగుడు ఆత్మ హత్య కు ప్రయత్నం చేయడం తనను కలచివేసిందని ఇలాంటి వారందరికీ రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా ఇలాంటి అన్యాయం జరగకుండా తాను వారందరికీ అండగా ఉంటానని రాంభూపాల్ భరోసా ఇచ్చారు.

# దివ్యాంగుల పింఛన్లపై అపోహలు వద్దు

### గత వైసీపీ ప్రభుత్వంలో నకిలీ ధ్రువీకరణ పత్రాల లబ్ధిదారుల ఏరివేతకే రీ వెరిఫికేషన్

### టిడిపి కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** గత వైసిపి ఐదేళ్ల పాలనలో నకిలీ ధ్రువీకరణ వైద్య పత్రాలు పొంది, దివ్యాంగుల పింఛన్ పొందుతున్న అర్హత గల వారిని గుర్తించి, తొలగించడానికే రీ వెరిఫికేషన్ జాబితా మండల కార్యాలయంలో ప్రచురించడం జరిగిందని, ఇందులో రీ వెరిఫికేషన్ లో కూడా ఎలాంటి తొలగింపు ఉండదని, అయితే కేవలం నకిలీ ధృవీకరణ పత్రాలు పొందిన వారిని మాత్రమే తొలగించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారని మండల టిడిపి కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు పేర్కొన్నారు. కావున మండలంలో రీ వెరిఫికేషన్ జాబితాలో వచ్చిన దివ్యాంగులు ఇలాంటి అనుమానాలు అపోహలకు గురికాకుండా, బాధపడాల్సిన అవసరం లేదని, రీ వెరిఫికేషన్ లో ఉన్న ప్రతి ఒక్కరికి కూడా పింఛన్ మంజూరు చేయబడుతుందని మండల కన్వీనర్ తెలిపారు. మండలంలో నకిలీ వైద్య ధ్రువీకరణ పత్రాలు పొంది, వికలాంగుల పింఛన్ పొందుతున్న లబ్ధిదారులు చాలా మంది ఉన్నారని, ఇలాంటి వారివి మాత్రమే తొలగించబడతాయని ఆయన తెలిపారు. కావున మండలంలో రీ వెరిఫికేషన్ జాబితాలో పేరున్న ఏ దివ్యాంగులు కూడా, ఆందోళన చెందకుండా, మండల పరిషత్ కార్యాలయంలో వైద్య ధ్రువీకరణ పత్రంతోపాటు, ఆధార్ కార్డు జిరాక్స్ , సంబంధిత అధికారులు జారీ చేసిన నోటీస్ ప్రతులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు అందజేసి, అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే సదరం క్యాంపులకు హాజరు కావాల్సి ఉంటుందని, మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు పేర్కొన్నారు.

# నాణ్యత లేని ప్యాచ్ రోడ్లు వేసిన కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి వినతి పత్రం అందజేత



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ధర్మ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నాణ్యతా లేని ప్యాచ్ రోడ్లు వేసిన కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సచివాలయం వెలగపూడి నందు రోడ్లు భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు మాట్లాడుతూ గత నెలలో గుంతకల్లు మండలం నుండి దోనిముక్కల, మల్లెనిపల్లి, పులగుట్టపల్లి, నెలగొండ, నాగసముద్రం, అయ్యవారిపల్లి గ్రామాల మీదుగా పామిడి మండలం దాకా వున్న రోడ్డునకు పాత రోడ్డు ప్యాచ్(రిపేర్) చేయించడం జరిగింది. అయితే ఈ రోడ్డులు కాంట్రాక్టరులు, ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంతో తూతూ మంత్రంగా రోడ్లు రిపేరు చేయడంతో నెల రోజులకే పాడైపోవడం జరిగింది. వర్షాలు కురవడంతో మరల మామూలు స్థితికి రావడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్నారు. ఈ విషయం మీద క్వాలిటీ కంట్రోల్ అధికారులతో విచారణ జరిపించి మరల తిరిగి నాణ్యతతో ప్యాచ్ రోడ్లు నిర్మించి చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించడం జరిగిందని ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ విచారణ జరిపించి కాంట్రాక్టర్లు అధికారులపై చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలియజేశారు.



# చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా అభిమానుల సంబరాలు

**పామిడి, మేజర్ న్యూస్ :** పద్మభూషణ్ సినీ చరిత్ర రారాజు కష్టాన్ని నమ్ముకుని అభిమాన గుండెల్లో చిరస్థాయిగా నిలిచినటువంటి మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా పామిడి పట్టణంలో చిరంజీవి అభిమానులు జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అభిమానులు మాట్లాడుతూ సినీ చరిత్రలో ఎవరి అండదండా లేకున్నా కేవలం కష్టాన్ని నమ్ముకుని అందరి హృదయాల్లో చిరంజీవిలా ఎదుగుతూ ఆరు సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు అభిమానులు సంపాదించుకున్న ఏకైక నటుడు మెగాస్టార్ చిరంజీవి సినీరంగంలో గతంలో చేయూతనిచ్చేవారు లేక కొంతమందికే సినీ లోకం పరిమితమైనది. మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలోకి ప్రవేశించిన తర్వాత ఎంతోమందికి చేయూతనిస్తూ అందరికీ న్యాయం చేస్తూ సినీ చరిత్ర రారాజుల భరించారు. గతంలో ఒక పార్టీ చిరంజీవిని చీకొట్టి చులకనగా చూసినందుకు ఈరోజు ఆ నాయకుడుకు ప్రజలు ఎలా చేయకుంటారో అందరికీ తెలుసు. ఏది ఏమైనా కొంతమందికి పదవులు వస్తుంటాయి, పోతుంటాయి ఎప్పటికీ మెగాస్టార్ అనే పదవి ఎవరూ సొంతం చేసుకోలేరని అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు కత్రిమల సుబ్బు, లాయర్ సతీష్, రవి, కరూర్ జగదీష్, షేక్షా, వడ్డే రాము, లాలు స్వామి, సూర్య, కొండా పురం రవి, సిద్ధా, సురేంద్ర, సాయి, రామంజి, దస్తగిరి అబ్దుల్ ఆటో సిద్ధ కాజా జమీర్, షాషావలి, రాయుడు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వాతావరణ అనుకూల వ్యవసాయాన్ని అనుసరించాలి

### సైంటిస్ట్ రవీందర్ నాథ్, వైవి మల్లారెడ్డిల పిలుపు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** రైతులు వాతావరణ అనుకూల పంటల సాగుకు అలవాటపడాలని సైంటిస్ట్ రవీంద్రనాథ్, ఏప్ ఎకాలజీ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి లు పేర్కొన్నారు. మండల పరిధిలోని నిజవల్లి గ్రామంలో శుక్రవారం వాతావరణ అనుకూల వ్యవసాయం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదే గ్రామ నివాసి ప్రముఖ సైంటిస్ట్ రవీంద్రనాథ్,ఏప్ ఎకాలజీ డైరెక్టర్ వైవి మల్లారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో అనేక మంది రైతులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది రైతులు రకరకాల పంటలు పెట్టి దిగుబడి లేక నష్టపోతున్నారన్నారు. ప్రతి రైతు తమ ప్రాంతంలో ఉన్న వాతావరణానికి అనుకూలమైన పంటలను పెట్టి వాటి ద్వారా అధిక దిగుబడి తీసుకొచ్చేందుకు రైతులు అలవాటు పడాలన్నారు. నిజవల్లి నివాసి, బెంగళూరులోని సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ ఆఫ్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ప్రొఫెసర్‌గా పదవీ విరమణ చేసిన రవీంద్రనాథ్ మాట్లాడుతూ వ్యవసాయ వాతావరణంతో పాటు భూసారాన్ని బట్టి మంచి దిగుబడి వచ్చే పంటలను పెట్టి రైతులు లాభాలు అర్జించాలన్నారు. అధిక దిగుబడిలో భాగంగా భూమికి పంట మార్పుడి కూడా చాలా అవసరం అన్నారు అనెక్స్ రకాల పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. మారుమూల ప్రాంతమైన కుందుర్పి మండలం కర్ణాటక సరిహద్దులో ఉన్న నిజవల్లి గ్రామ నివాసి రవీంద్రనాథ్ సైంటిస్ట్ గా ఉన్నత పదవులు పొంది తన నైపుణ్యాన్ని దేశ ప్రజలకు అందించడంలో భాగంగా సొంత గ్రామంలో రైతులు పెట్టే పంటలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే స్థాయికి ఎదగడం చాలా సంతోషమని గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఏపి పెథాలజీ ఆధ్వర్యంలో నిజవల్లిలో నిర్మించిన పలు చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పద్మలత, సుష్మ, ఏఎఫ్ ఎకాలజీ సిబ్బంది 12 గ్రామాలకు చెందినటువంటి రైతులు నిజవల్లి గ్రామప్రజలు పాల్గొన్నారు.



## ఎరువుల గోదామును తనిఖీ చేసిన తహశీల్దార్

అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ప్రాం తంలో ఉన్న ఎరువుల దుకాణంను శుక్ర వారం తహసిల్దార్ రామనాథరెడ్డి తనిఖి చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు సంబంధించి పైళ్లను రైతులకు, అమ్ముతు న్నటువంటి రేట్లును దుకాణం యజమా నిని విచారించారు. తాసిల్దార్ మాట్లాడు తూ రైతులకు కల్తీ ఎరువులు విక్రయిం చడం, అధిక ధరలకు అమ్ముతున్నారని సమాచారం రావ డముతో తనిఖీలు నిర్వహించడం జరిగింది. నకిలీ ఎరువులు అమ్మ రాదని నాణ్యమైన విలువలో మంచి ఎరువుల అమ్మాలని దుకాణ యజమానికి సూచించారు. రైతుల నుండి అభ్యంతరాలు రాకుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓ స్వరూప, అధికారులు పాల్గొన్నారు.

## క్రిమిలేయర్ విధానాన్ని సవరించాలి

కదిరి, మేజర్ న్యూస్ :క్రిమిలేయర్ విధానాన్ని వెంటనే సవరించాలని బిసి ఉద్యోగుల సం ఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా నాగరాజు డిమాండ్ చేస్తున్నారు. గతంలో 6.5 లక్షలు ఉన్న ఓబీ సీల క్రిమిలేయర్ ఆదాయపరిమితిని 2017లో 8 లక్షలకు పెంచారు, 2026 సంవత్సరం సమీపి స్తున్నప్పటికీ సవరిం చకపోవడం అన్యా యం పాలకులు వెంట నే సవరించి చిత్తశు ద్ధిని చాటుకోవాలని, సాంఘికంగా, విద్యా పరంగా వెనుకబడి ఉన్న ఓబీసీల సమగ్ర అభివృద్ధికి మండల కమిషన్ విద్యా ఉద్యో గాలలో 27 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేసింది. కానీ కేంద్ర ప్రభుత్వం ఆ రిజర్వేష న్లు అమలుకు క్రిమి లేయర్ పేరిట ఆదా య పరిమితిని విధించడం అన్యాయ మని, దాన్ని తొలగిం చాలన్నారు. దశాబ్దా లుగా ఓబీసీ సంఘా లు ఉద్యమిస్తూనే ఉన్నాయని ,క్రిమిలేయర్ నిబంధన ఉన్న ప్పటికీ నిర్దిష్ట కాల పరిమితితో నిరంతరం పెరుగుతున్న ద్రవ్యో ల్బణానికి అనుగుణంగా ఆదాయ పరిమితిని పదేళ్లయిన సవరించక పోవడం దుర్మార్గమన్నారు. అందుకే ఈసారి క్రిమిలేయర్ ఆదాయ పరిమితిని కనీసం 17 లక్షలకు సవరించాలని డిమాండ్ చేశారు.ఏవో కుంటి సాకులు చూపి దేశవ్యాప్తంగా బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ల విషయంలోనూ చాలా అన్యాయం జరుగుతుందన్నారు.

## ఘనంగా సినీ హీరో చిరంజీవి జన్మదిన వేడుకలు




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినం సందర్భంగా హిందూ పురం పట్టణంలో స్థానిక కెవిఆర్ ఫంక్షన్ హాలు వద్ద వారి అభిమానులు కేక్ కటింగ్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం తిరుమల శ్రీవారి ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయంకృషితో దాదాపు అయిదు దశాబ్ధాలుగా తెలుగు వెండితెర ఇలవేల్పుగా ఎదిగిన చిత్ర సీమలో అజాత శత్రువుగా అందరి మేలుకోరే వారిగా ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వంతో అజరామరమైన కీర్తి సంపాదించుకున్నారని కొనియాడారు. కైవారం యోగి నారాయణ స్వామివారి సేవకులు రవికుమార్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పిడీ పార్థసారథి, నిమ్మకాయల రాము, రాజ్యలక్ష్మి మోహన్ నాగరాజు, చంద్రశేఖర్ విశ్వనాథ్, బద్రి, వెంకటరామిరెడ్డి, అంగడి లోకేష్, గంగాధర్, శేఖర్ భాస్కర్, సునిల్ మూర్తి, వినయ్, అనిల్, విజయకుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రకం వరిసాగుపై రైతులకు శిక్షణ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం రాచేపల్లి గ్రామంలో అగ్రికల్చర్ టెక్నీకల్ మేనేజ్మెంట్ ఏజెన్సీ ఆత్మా కింద వరి పంట సాగు మెలకువలు గురించి రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం రైతు శిక్షణ సెంటర్ నుండి వ్యవసాయ అధికారి నరసింహులు హాజరయ్యారు.రాచేపల్లిలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకం కింద బిపిటి 2846 రకం వడ్లు ఫౌండేషన్ సీడ్ సరఫరా చేయటం జరిగిందని తెలిపారు. ఈ రకం వరి అగ్గి తెగులు, సుడి దోమను తట్టుకుంటుందని తెలిపారు. పంట కాలం 145 రోజులు వుంటుందన్నారు. వరి పొలంలో తూర్పు,పడమర దిశలో ప్రతి రెండు మీటర్లకు ఒక అడుగు కాలి బాటలు ఏర్పాటు చేసుకుంటే గాలి,వెలుతురు బాగా తగిలి పురుగు,తెగులు ఉధృతి తగ్గుతుందని తెలియచేశారు. సుడి దోమ నివారణకు కార్బోఫురాన్ 3జి గుళికలు 10 కిలోలు ఎకరాకి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ , రాచేపల్లి రైతు సేవా కేంద్రం వీహెచ్ ఏ రమేష్, రైతులు పాల్గొన్నారు.



# ప్రారంభ దశలోనే క్యాన్సర్ నివారణ సాధ్యం

### -డియంహెచ్ఓ డా.ఈబి దేవి - క్యాన్సర్ నివారణపై వైద్యాధికారులకు శిక్షణా కార్యక్రమం

అనంతపురం, మేజర్ న్యూస్ : కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని అనంతపురం మెడికల్ కళాశాల, సామాజిక ఆరోగ్య కేంద్రం, కళ్యాణదుర్గం మరియు ప్రాంతీయ ఆసుపత్రి గుంతకల్ నందు వైద్యాధికారులకు క్యాన్సర్ వ్యాధిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పై పూర్తి అవగాహన వచ్చేలా నోరు, రొమ్ము మరియు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పై హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ద్వారా స్పెషలిస్ట్ డాక్టర్లచే అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనదని ఇందులో గైనకాలజీ, ఇఎన్ టి వైద్యులు రాజేష్, సర్జరీ స్పెషలిస్ట్ వైద్యులు అలాగే సెకండరీ హెల్త్ నుంచి దంత వైద్యులు శివకుమార్, స్త్రీ వ్యాధి నిపుణులు చంద్రకళ శిక్షణ ఇవ్వడం జరిగిందని అలాగే మెడికల్ కళాశాల నందు వివిధ రకాలైన క్యాన్సర్లపై పిపిటి ద్వారా ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ గీత , సత్యసాయి నోడల్ ఆఫీసర్ యశోద లక్ష్మి, అలాగే పిజి స్టూడెంట్స్ కస్తూరి, జయ గౌరీ మరియు ఇన్ సర్వీస్ పిజి స్టూడెంట్ డాక్టర్ రాజేంద్ర , డిస్టిక్ టి ఓ టి డాక్టర్లు పరమేష్, ప్రవీణ్ , రఘునందన్ , ఇందిరా ప్రియదర్శిని అందరూ పి పి టి ద్వారా అవగాహన కల్పించారు. శిక్షణ అనంతరం క్షేత్ర స్థాయి సర్వేలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటికి వెళ్ళి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అనుమానితులను ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆంకాలజీ ఓపినంబర్ 222 విభాగానికి రిఫరల్ సర్వీస్ ద్వారా పంపి తదుపరి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. నేటి సమాజంలో, క్యాన్సర్ వ్యాప్తి ఆందోళనకర రీతిలో ఉందని ప్రాథమికంగా వెల్లడైంది. ఎక్కువమంది వ్యాధి బారినపడినా వివరాలు చెప్పేందుకు చాలామంది ఆసక్తి చూపించట్లేదని గుర్తించారు. ఈసారి ప్రజలందరికీ పూర్తి




అవగాహన కల్పించి 18 సంవత్సరములు నిండిన ప్రతి మహిళకు పక్కాగా సర్వేచేసి ప్రారంభ దశలోనే క్యాన్సర్ వ్యాధిగ్రస్థులను గుర్తించే విధంగా వైద్య ఆరోగ్య శాఖ ప్రణాళికతో ముందుకు వెళ్లనుందని ఇప్పటికే క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి అనంతపురం సర్వజన వైద్యశాల క్యాన్సర్ విభాగంలో చికిత్స అందించనున్నారు. తదుపరి విడతలో సిబ్బందికి శిక్షణ ఇచ్చి పక్కాగా క్యాన్సర్ బాధితులను గుర్తించి వారికి మెరుగైన చికిత్స అందించనున్నారు.క్యాన్సర్ బారినపడిన వారిని ప్రాథమిక దశలోనేగుర్తించి మెరుగైనచికిత్స అందించేందుకు ఎన్ సి డి 4.0 సర్వే ద్వారా వైద్యులు మరియు సిబ్బందిని సిద్ధం చేస్తున్నట్లు డీఎం హెచ్ డాక్టర్ ఈ.బీ. దేవి తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ షారోన్ సోనియా , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ సెకండరీ హెల్త్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ డేవిడ్ , ఎన్ సి డి మరియు ఆర్ బీ ఎస్ కె జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జి నారాయణస్వామి, డా. రాజేంద్ర ప్రసాద్, % డిపార్ట్మెంట్. త్యాగరాజు,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ఎన్ సి డి సిబ్బంది ప్రేమ్, శ్రీరామ్ కిషోర్ మౌనిక శశికళ, సిహెచ్ఓ సుధీర్ కుమార్ పాల్గొన్నారు

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వినాయక చవితి పండగ సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ విగ్రహాల ఏర్పాటుకు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసు కోవాలని నల్లమాడ సీఐ నరేందర్ రెడ్డి స్థానిక ఎస్సై ప్రదీప్ రాజ్ తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో సీఐ మాట్లా డుతూ పోలీస్ స్టేషన్ నుంచి అనుమతి తీసుకోకుండా గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. గణేష్ మండ పాలకు మీ సేవ ద్వారా గణేష్ చతుర్థి ఆన్లైన్ లింక్ నందు కూడా తప్పకుండా అనుమతి కోసం అప్లై చేసుకోవాలన్నారు. గణేష్ విగ్రహాల ప్రతిష్ట నిర్వాకులు మూడు రోజులు మాత్రమే అనుమతి ఉంటుంద న్నారు. గణేష్ ఉత్స వాల సందర్భంగా మండపాల వద్ద గాని నిమజ్జనం ఊరేగింపు రోజున గాని డీజే లకు అనుమతులు లేవ న్నారు. మండపాల వద్ద ఊరేగింపులో కుల, మత రాజకీ యాలను కించపరి చేలా, రెచ్చగొట్టే విధం గా పాటలు పెట్టిన లేక ఇతర కార్యక్రమాలు నిర్వహించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. పోలీస్ శాఖ నిబం ధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా డీజే వాహనాలు కూడా సిజ్ చేసి నిర్వాహ కులపై కేసులు నమోదు చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్బంది జంధార్ గౌడ, భాస్కర్,గంగాధర్ మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, ప్రజలు అన్ని పంచాయతీలు నాయకులు, గ్రామ స్తులు పాల్గొన్నారు.

## పెన్షన్ రద్దు నోటీసులపై స్పందించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : ప్రజలకు అనవసరమైన భయాందోళనలు కలిగిస్తూ ప్రతిపక్ష పార్టీలు తప్పుదారి పట్టించే ప్రచారం చేస్తున్నాయని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 40 శాతం కంటే ఎక్కువ వికలాంగత్వ శాతం ఉన్నవారి పెన్షన్లు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. టెంఫరరీ డిషబులిటి సర్టిఫికేట్ ఉన్న వారి పేర్లను యస్ యస్ పెన్షన్ పోర్టల్లో నుంచి రద్దు జాబితా నుంచి తొలగించడం జరిగిందని అన్నారు.అసలు సదరం సర్టిఫికేట్ జెనరేట్ కాని కొందరి మాత్రమే పెన్షన్ రద్దు అవుతాయన్నారు.ఇది ప్రభుత్వ విధానంలో స్పష్టంగా ఉన్న నిబంధన అన్నారు.ె.కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అర్హులైన ప్రతి ఓక్కరికీ అన్యాయం జరగకుండా చూసుకుంటుందని తెలిపారు. ప్రతిపక్షం ప్రజల్లో గందరగోళం కలిగించే ప్రయత్నం చేస్తోందని ఇది పూర్తిగా నిరాధారమైందని అన్నారు. అర్హులందరికీ న్యాయం జరుగుతుందని, అబద్ధాలు చెప్పి ప్రజలను తప్పుదారి పట్టించడం ప్రతిపక్షానికి మాత్రమే అలవాటని అన్నారు.ప్రజలు వాస్తవాన్ని గ్రహించి ఎవరు ఆందోళన చెందవద్దని,అర్హులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు దివ్యాంగుల పెన్షన్స్ విషయంలో అర్హులకు న్యాయం చేయాలని ఉద్దేశంతో సడలింపులు ఇవ్వడం జరుగుతున్నదని దీనిని ప్రజలందరు గ్రహించాలని తెలిపారు.

## ఘనంగా మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండల కేంద్రంలో జనసేన యువ నాయకులు గోపెన రాంప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా స్టార్ చిరంజీవి 70వ పుట్టి నరోజు వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. అభిమానుల మధ్య కేకు కోసి ఒకరి కొకరు తినిపించుకొని హ్యాపీ బర్తడే మెగా స్టార్ అంటూ శుభా కాంక్షలు తెలిపారు. యువ నాయకులు గోపెన రాంప్రసాద్ మాట్లాడుతూ నిరంతరం పేదల కోసం పాటు పడుతూ ఐ బ్యాంకు, బ్లడ్ బ్యాంక్ ద్వారా అనేక మంది జీవితాల్లో వెలుగు నింపిన మానవతా మూర్తి అని, ఇలాగే మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపు కోవాలని ఆకాం క్షించారు. రాబోవు విశ్వంబర చలనచిత్రం రికార్డులను బద్దల కొడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచా ర్జ్ గుత్తా ప్రసాద్, సింగల్ విండో డైరెక్టర్ అల్లు గుంటి గంగు లప్ప, చంద్ర,బి. మోహన, మల్లీ నాయుడు, రాకేష్, రఘు, బాబు, సుభహాన్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సింగిల్ విండో విధానంలో వినాయక ఉత్సవాలకు అనుమతులు

### – రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి



తాడిపత్రి, మేజర్ న్యూస్: సింగిల్ విండో విధానం లో వినాయక ఉత్సవాలకు అనుమతులు పొందవచ్చుఅని రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక ఉత్సవాల అనుమతుల కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రత్యేకంగా https://ganeshutsav.net అనే వెబ్సైట్ ని ప్రారంభించడం జరిగిందన్నారు. మండపాల నిర్వాహకులు ఈ వెబ్సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్లైన్ అనుమతులు పొందవచ్చునని తెలిపారు. వెబ్సైట్ నందు అనుమతులు పొందడానికి పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత పోలీస్ అధికారులు మండపం స్థలాన్ని తనిఖీ చేసి, మండపం నిబంధనల ప్రకారం ఉంటే క్యూఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని (ఎన్ఓసి) జారీ చేస్తామని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు మాత్రమే ఈ అనుమతులు తప్పనిసరిగా వర్తిస్తాయని తెలిపారు. ఈ ఆన్లైన్ వ్యవస్థ ఉత్సవాలను సురక్షితంగా, పారదర్శకంగా నిర్వహించడానికి పోలీస్ శాఖ అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



తనకల్లు, మేజర్ న్యూస్ :రాష్ట్రీయ బాలల సంరక్షణ కార్యక్రమం లో భాగంగా మండల పరిధిలోని బాలసముద్రం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జిల్లా ప్రోగ్రాం అధి కారిని డాక్టర్ అనురాధ ఆధ్వర్యంలో కంటి డాక్టర్ గణేష్ రెడ్డి ఒకటి నుండి ఐదో తరగతి చదివే 34 మంది విద్యార్థు లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రతి విద్యార్థి దృష్టి సమస్యలను పరిశీ లించి, కంటి చూపు మందగించకుండా పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పుస్తకాలు చదివేటప్పుడు సరైన దూరం పాటించడం, టీవీ, మొబైల్, కం ప్యూటర్ వాడకాన్ని పరిమితం చేయడం, పచ్చి కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు సూచనలు అందించారు. ఫ్రైడే సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా ల్సిన అవసరాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియ జేశారు. పరిశుభ్రతతో ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా పాఠశాల వాతావరణం స్నేహపూ ర్వకంగా మారు తుందని అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపా ధ్యాయురాలు లీలావతి, హెల్త్ అసిస్టెంట్ ముసల్ రెడ్డి, ఏఎన్ఎం సఫియా, ఆశా కార్యకర్త అరుణ, పాల్గొన్నారు.

## మహిళా ఆటో డ్రైవర్లకు చీరల పంపిణీ..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో 21 మంది ఆటో మహిళా డ్రైవర్లకు చీరలు పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు సౌజన్య హరినాథ్ రెడ్డి పెళ్లి రోజు సందర్భంగా శ్రావణమాసం 5వ శుక్రవారం పురస్కరించుకొని ఆదర్శనగర్లోని పుట్టినిల్లు ఆశ్రమంలో 10 రకాల వస్తువులను 21 మంది ఆటో మహిళా డ్రైవర్లకు అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ మహిళలు సంసారాన్ని నడపడమే కష్టతరమైన ఈ కాలంలో ఆటో నడుపుతూ సంసారాన్ని నడిపిస్తుండటం అభినందనీయమన్నారు. ఆటో మహిళ రథసారథి మణులు, అలాగే ఈ మహిళా మణులు మరికొంతమంది మహిళలకు ఆదర్శమని కొనియాడారు. వీరి జీవితంలో మరింత అభివృద్ధి సాధించి... ముస్ముందు బాడుగ ఆటోలే కాకుండా సొంతంగా ఆటోలు అలాగే టాక్సీలు ఏర్పాటు చేసుకునే విధంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ పేరుతో కుట్రలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### – నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ రాక్స్ అండ్ మాల మహానాడు డాక్టర్ రత్నాకర్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల ఐక్యత విషయంలో కుట్రలు చేస్తున్నాయని నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ రాక్స్ అండ్ మాల మహానాడు డాక్టర్ రత్నాకర్ అన్నారు. అనంతపురంలోని ప్రెస్ క్లబ్లో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. మాల సామాజిక వర్గంపై కక్ష సాధింపుతోనే ఎస్సీ వర్గీకరణ విషయంలో కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి తన వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశంలో అన్ని రాజ్యాంగ వ్యవస్థల్ని మోదీ నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. మోదీకి దమ్ముంటే ఎలక్షన్లు రద్దు చేసి స్వతంత్రంగా బ్యాలెట్ పేపర్తో గెలిచి తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలన్నారు. కులాల, మతాల పేరుతో ప్రజలను



విభజించి పాలించే పద్ధతిని బీజేపీ చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ ఉపసంహరించుకునే వరకు శాంతియుత పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జూలకుంట కేశవ ప్రసాద్, పెద్దిరెడ్డిపల్లి అరవింద కుమార్, నల్లూరి శంకర్బాబు తదితరులు పాల్గొన్నారు.

## 24న వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యవర్గసమావేశం ఏర్పాటు..



కూడేరు మేజర్ న్యూస్: ఎం ఆర్ పి ఎస్ అనుబంధ సంఘమైన, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అనంతపురం జిల్లా కేంద్రం యందు ఆగస్టు 24వ తేదీన జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసినట్లు వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న విలేకరుల సమావేశం యందు తెలియజేశారు. ఆదివారము ఉదయం10:30 గంటలకు అనంతపురం జిల్లా కేంద్రంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యవర్గ సమావేశం అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందనికావున జిల్లాలో ఉన్నటువంటి వి హెచ్ పి ఎస్ జిల్లా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశముఖ్య ఉద్దేశం, రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపట్టిన వికలాంగుల పెన్షన్ల రద్దు విరమించుకోవాలని రీ వెరిఫికేషన్ నిలుపుదల చేసి యధావిధిగ పెన్షన్లు కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,భవిష్యత్తు నిర్ణయాలు సమావేశంలో తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. జిల్లాలోఉన్న, వి హెచ్ పిఎస్, నాయకులు కార్యకర్తలు ముఖ్య నాయకులు అందరూ హాజరుకావాలనిపిలుపునిచ్చారు.

## వినాయక ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి..

### – సీఐ శ్రీహర్ష



రాప్తాడు మేజర్ న్యూస్ :వినాయక ఉత్సవాలకు కమిటీ సభ్యులు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సిఐ శ్రీ హర్ష తెలిపారు . ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పోలీసులకు సహకరించాలని వినాయక మండపాల కమిటీ సభ్యులకు ఆయన సూచించారు . అదేవిధంగా ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా ఎవరు ప్రవర్తించకూడదని ఈ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిర్ణయించిన షరతులతో పండుకున్న జరుపుకోవాలని తెలిపారు . రహదారుల్లో మధ్యలో మండపాలు ఏర్పాటు చేసుకోకుండా ప్రజలకు ఇబ్బంది కలిగించే డిజే లో పెట్టకూడదని , ఫైర్ , విద్యుత్తు ,పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కమిటీల సభ్యులు బాధ్యత తీసుకోవాలని , చట్టాన్ని ధిక్కరించి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అంగన్వాడి సిబ్బందికి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర పురస్కారాలు

### – ఐసిడిసి సిడిపిఓ శ్రీదేవి



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలంలోని అంగన్వాడి సిబ్బందికి ఉరవకొండలో శు క్రవారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాలు అందించినట్లు ఉరవకొండ నియోజకవర్గం ఐసిడిసి సిడిపిఓ శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కూడేరు మండలంలో ఐదు మంది అంగన్వాడి సిబ్బందికి ఉత్తమ వర్కర్స్ గా పురస్కారాలు అందించినట్లు తెలిపారు.ఏ శ్యామల శివరాంపేట అంగన్వాడి టీచర్.బి పారిజాత అంగన్వాడి టీచర్.ఇప్పేరు బి అనిత అరవకూరు మినీ టీచర్. సావిత్రి అంతర గంగా అంగన్వాడి ఆయా. హెచ్ ధనలక్ష్మి ఉదిరిపికొండ అంగన్వాడి ఆయ.వీరు పురస్కారాలు అందుకున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ సిడిసి సిడిపిఓ శ్రీదేవి. అసిస్టెంట్ సిడిపిఓ ఎల్లమ్మ , సూపర్వైజర్లు,అంగన్వాడి టీచర్స్ అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్హాపూర్ మహాలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక పూజలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం హెచ్ఎల్సీ కాలనీ సమీపంలో వెలసిన కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో చివరి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని సుగంధ పుష్పాలతో అలంకరించి నిమ్మకాయ మాలలు వేశారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు విజయ్ కుమార్ భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.

## యూరియా ఎరువును, బ్లాక్ మార్కెట్ నివారించేందుకు ప్రత్యేక దాడులు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : వ్యవసాయోత్పత్తి పెంపుదలలో యూరియా ప్రధాన పాత్ర పోషిస్తుంది. యూరియాను దారి మళ్లించడం, అక్రమంగా నిల్వ చేయడం లేదా బ్లాక్ మార్కెటింగ్ చేయడం చట్టవిరుద్ధమే కాకుండా రైతులకు ఇబ్బందులు కలిగిస్తుందని , రాష్ట్రవ్యాప్తంగా గోదాములు, హోల్సేల్ డీలర్లు మరియు రిటైల్ షాపులపై విజిలెన్స్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ప్రభుత్వ నియమాల ప్రకారం నిల్వలు, పంపిణీ జరుగుతున్నాయా లేదా అన్నదాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయి. ఈ రకమైన అక్రమ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, హరీష్ కుమార్ గుప్తా, ప్రకటన విడుదల చేశారు.యూరియా అక్రమ నిల్వ లేదా దారి మళ్లింపు సంబంధిత సమాచారం ఉన్నవారు సమీప విజిలెన్స్ కార్యాలయానికి తెలియజేయాలని ప్రజలు మరియు రైతులను విజిలెన్స్ శాఖ కోరుతోందన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడటానికి, ఎరువుల సమయానుకూల లభ్యతకు అందరి సహకారం అవసరం. అని హరీశ్ కుమార్ గుప్తా, డైరెక్టర్ జనరల్, విజిలెన్స్ , ఎన్ఫోర్స్మెంట్ విభాగం, మీడియా ప్రకటనలో తెలియజేశారు




## ప్రపంచ శాంతి కోసం ర్యాలీ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని ప్రపంచ శాంతి కోసం శుక్రవారం నగరంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక పెన్షనర్ భవన్ వద్ద శాంతి ర్యాలీని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు సాగిన శాంతి ర్యాలీని కొనసాగింది. ఈ సందర్భంగా మానవత సేవా సంస్థ ఆవిర్భావం, ఆశయాలు మరియు సంస్థ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రంను ప్రజలకు పంపిణీ సభ్యులు వివరించారు.శాంతి రథం సేవలు కుల, మత, పేద, ధనిక బేధ భావం లేకుండా ఉచితంగా అందజేయడం జరుగుతుందని ర్యాలీని ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో మానవతా సంస్థ చైర్మన్ శీలా జయరామప్ప, కో చైర్మన్ డాక్టర్ వి. నరసింహ రెడ్డి, కన్వీనర్ గంగిరెడ్డి, కార్యదర్శి ప్రకాష్ బాబు, కోశాధికారి నాగరాజేశ్వరి, సంయుక్త కార్యదర్శి రామమూర్తి, డైరెక్టర్స్ పెద్దన గౌడ్, ప్రభాకర్, గోవిందరాజులు, వరదరాజులు, చెన్నారెడ్డి, నారాయణ స్వామి, సభ్యులు అనంతయ్య, తిప్పేస్వామి, దేవేంద్రప్ప ,ఎస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు, దాదాపు 100 మంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు మానవత సేవా సంస్థ తరుపున ముద్రించిన ప్రత్యేక నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

## నిషేధిత జాబితా ల్యాండ్స్ సమస్యల పరిష్కారానికి చర్యలు..

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సాయంత్రం జిల్లాస్థాయి 22ఏ కమిటీ, డిఎల్పి/ డిఎల్ఎస్సి సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ ని, 22ఏ భూములను తొలగించేందుకు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి 32 క్లెయిమ్స్ ని విచారించడం జరగగా, అందులో 25 ఆమోదించగా, 3 తిరస్కరించగా, 4 దరఖాస్తులను పునః పరిశీలించాలన్నారు. డాటెడ్ ల్యాండ్స్ కు సంబంధించి 26 క్లెయిమ్స్ ని విచారించడం జరగగా, అందులో 14 ఆమోదించగా, 6 తిరస్కరించగా, 6 దరఖాస్తులను పునః పరిశీలించాలన్నారు. 22ఏ, డాటెడ్ ల్యాండ్స్ కు సంబంధించి జిల్లాలోని అనంతపురం రూరల్, కూడేరు, ఆత్మకూరు, రాప్తాడు, బెలుగుప్ప, శెట్టూరు, రాయదుర్గం, బ్రహ్మసముద్రం, పామిడి మండలాల పరిధిలో దరఖాస్తులను విచారించడం జరిగింది.

## వినాయక విగ్రహం ఏర్పాట్లకు నిబంధనలు పాటించాలి



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల వ్యాప్తంగా వినాయక చవితి పండుగ సందర్భంగా సిఐ రాజు శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో మండపాలఏర్పాట్లకు ఆన్ లైన్ విధానంలోఅనుమతులు పొందాలిని అందుకోసం గణేష్ ఉత్సవ్.ఇన్.ద్వారా దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు. గణేష్ ఉత్సవాలు కమిటీ వారు తప్పనిసరిగాజిల్లాఎస్పీ ఆదేశాల మేరకు మండల పోలీస్ స్టేషన్ నందు అనుమతులు తీసుకోవాలని. సిఐ రాజు సూచించారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు వర్షాకాలం వేల విద్యుత్ సరఫరాపై జాగ్రత్త వహించాలి. పెద్ద పెద్ద సౌండ్లో స్పీకర్లు పెట్టకూడదు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు అని తెలిపారు వినాయక ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేయుట కొరకు పరిమిషన్ కొరకు ఎక్కడా ఎవరికీ పైసలు అందజేయకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు..

## 96 మద్యం బాటిళ్లు స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్



పెద్దవడుగూరు మేజర్ న్యూస్: మిడుతూరు గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నట్లు సమా చారం అందుకున్న పోలీసులు బెల్ట్ షాపుపై దాడులు చేసి హనుమంతుని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 96 మద్యం బాటిల్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

# తొలగించిన దివ్యాంగ పింఛన్లను పునరుద్ధరించకపోతే కలెక్టరేట్‌ను దిగ్బంధిస్తాం

- అనంత జిల్లాలో 9601 దివ్యాంగుల పింఛన్ల తొలగింపు
- ఏళ్ల తరబడి అందుకుంటున్న పింఛన్లను ఇప్పుడు తొలగిస్తారా ?
- మానవత్వం లేని ప్రభుత్వానికి... దివ్యాంగుల ఉసురు తప్పదు
- రాష్ట్ర ప్రభుత్వంపై వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** తొలగించిన దివ్యాంగుల పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పునరుద్ధరించి సెప్టెంబర్ నెలలో పంపిణీ చేయకుంటే దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి సెప్టెంబర్‌లో జిల్లా కలెక్టరేట్‌ను దిగ్బంధం చేస్తామని వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అల్టిమేటం జారీ చేశారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పింఛన్ల పునః పరిశీలన పేరుతో అర్హులైన దివ్యాంగుల పింఛన్లను తొలగించడం దుర్మార్గమన్నారు. గత ఎన్నికల సమయంలో కూటమి పార్టీల నాయకులు సంక్షేమాన్ని ఎక్కువగా అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. పింఛన్ల మొత్తాన్ని పెంచుతామని చెప్పి అధికారంలోకి రాగానే నాలుగు నెలలు మాత్రమే పింఛన్లు సక్రమంగా పంపిణీ చేశారన్నారు. ఆ తర్వాత పింఛన్లలో కోతలు ప్రారంభించారని తెలిపారు. గడిచిన 14 నెలల వ్యవధిలోనే ఏకంగా 4.15 లక్షల మంది పింఛన్లకు కోత పెట్టారని మండిపడ్డారు. ఏళ్ల తరబడి పింఛన్లు పొందుతున్న వారిని కూడా అనర్హులుగా చెప్పడం ఏంటని ప్రశ్నించారు. రీ వెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులు, మంచంపై నుంచి కిందకు దిగి నిలబడలేని వారిని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో 8 లక్షల మంది దివ్యాంగులకు పింఛన్లు అందిస్తుంటే అందులో 2 లక్షల మందికి కోత పెట్టారన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి పింఛన్లు రావని నోటీసులు ఇస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అనంతపురం జిల్లాలో 19 వేల పింఛన్లు తొలగించారని, తాజాగా 9601 దివ్యాంగుల పింఛన్లు తొలగించారని తెలిపారు. వీటికి తోడు వైకల్యశాతం తగ్గించేందుకు 2314 మంది పింఛన్‌దారులకు కూడా నోటీసులు ఇచ్చారన్నారు. ఒక్క అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలోనే 1008 మంది దివ్యాంగులకు నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఇది చాలా దారుణమని, ప్రభుత్వం దివ్యాంగుల పట్ల మానవత్వంతో వ్యవహరించడం లేదని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం విశ్వాసఘాతుకానికి పాల్పడిందని మండిపడ్డారు. దివ్యాంగులు మాట్లాడలేరు.. కదల్లేరు.. పోరాడలేరు అని అనుకుంటున్నారేమో.. వాళ్ల తరఫున వైసీపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం తప్పులు సరిదిద్దుకుని దివ్యాంగులకు పింఛన్ పునరుద్ధరించి సెప్టెంబర్ 1వ తేదీన పంపిణీ చేయకపోతే



కలెక్టరేట్‌ను దిగ్బంధం చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నోటీసులు అందుకున్న దివ్యాంగులు చివరకు ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్నారని, గురువారం అనంతపురం కలెక్టరేట్ వద్ద ఓ దివ్యాంగుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించారని తెలిపారు. బాధితులందరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మేయర్ వసీం, వైసీపీ రాష్ట్ర నాయకులు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, వైసీపీ నగర కార్యదర్శి చింతా సోమశేఖర్‌రెడ్డి, ట్రేడ్ యూనియన జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**జూనియర్ ఎన్టీఆర్‌పై ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యలు దుర్మార్గం**

సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని అనంతపురం జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లిపై అసభ్యంగా మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను చంద్రబాబు మందలించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. సాక్షాత్తూ నందమూరి హరికృష్ణ సతీమణిని అవమానిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని ప్రోత్సహిస్తూ, పైకి మాత్రం వారిపై ఆగ్రహంతో ఉన్నట్లుగా నటిస్తున్నారని విమర్శించారు. ప్రశాంతంగా ఉండే అనంతపురంలో కూటమి ప్రభుత్వ వచ్చాక అరాచకాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు పెచ్చుమీరాయన్నారు. ఇటీవల అనంతపురంలో మైనార్టీకి చెందిన మహిళను దగ్గుపాటి అసభ్యంగా దూషించారని తెలిపారు. ఇంటి స్థలానికి సంబంధించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇలాంటి నాయకులకు ప్రజలు సరైన సమయంలో బుద్ధిచెబుతారని అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు.

# వాల్మీకి సంఘం అధ్యక్షులను సన్మానించిన ఏపీ యూడబ్ల్యూజే

రాయదుర్గం, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తూ, అందరి వాడుగా మన్ననలు పొందుతున్న రాయదుర్గం నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి కిష్టప్పను ఆయన స్వగృహంలో ఏపీయూ డబ్ల్యూజే అధ్యక్షులు కమలాక్షుడు ఆధ్వర్యంలో పాత్రికేయులు గురువారం సన్మానించారు. ఆయనతో పాటు ఉపాధ్యక్షులు మలకన్నను కూడా శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి మరిన్నో ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేయాలని ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తలారి



మల్లయ్య, సవారప్ప, పసుపులేటి వన్నప్ప, హేమచంద్ర, మహంతేష్, ఈరన్న, ప్రకాష్ నాయకులు మురడి గంగాధర పాల్గొన్నారు.

# వినాయకచవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోండి

**- శాంతికమిటీ సమావేశంలో అర్బన్ సీఐ జయానాయక్**

రాయదుర్గం, మేజర్ న్యూస్ : ఈనెల 27వ తేదీన జరిగే వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని అర్బన్ సీఐ జయానాయక్ సూచించారు. స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ లోని తన చాంబర్ లో గురువారం వినాయక మండపాల నిర్వాహకులతో గురువారం ఆయన శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. వినాయక ఉత్సవాలు జరుగుతున్నప్పుడే మారెమ్మ జాతర మరియు మిలాద్ ఉన్ నబి వేడుకలు కూడా రానున్నాయని కావున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. మండపాల ఏర్పాటుకు ముందుగానే అనుమతులు తీసుకోవాలని, మైకులు పెద్దగా ధ్వని వచ్చేలా సౌండ్ పెట్టకూడదని, మండపాల వద్ద రాత్రిపూట కూడా నిర్వాహకులు



ఖచ్చితంగా ఉండాలని సూచించారు. వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపడానికి మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ తాలూకా అధ్యక్షులు దేవరెడ్డిపల్లి రాజేష్, పృథ్వీ, కోదండ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కొండూరులో విద్యుదాఘాతానికి గురై పాడి ఆవు మృతి



లేపాక్షి, మేజర్ న్యూస్: మండలం పరిధిలోని కొండూరు గ్రామ సమీ పంలో పాడి ఆవు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు అశ్వర్థప్ప ఆవు గడ్డిని మేస్తూ విద్యుత్ స్తంభం దగ్గరికి వెళ్లిన సమయంలో షాక్ మృతి చెందినట్లు వాపోయాడు. తమ కుటుంబ జీవనాధారం పాడి ఆవు అని, ఆవు రూ. 70 వేలు మృతి తో కోల్పోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగుసాయం అందించి ఆదుకోవాలని బాధ్యత రైతు కోరారు.

## వైద్యుల నిర్లక్ష్యంతోనే పింఛన్లు రద్దు అయ్యాయి..

### – దివ్యాంగుల సేవాసమితి...



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ప్రభుత్వం నిర్ణయించిన శాతం కంటే అధికంగా వికలాంగత్వం ఉన్నప్పటికీ, వైద్యుల నిర్లక్ష్యం మూలంగానే పెన్షన్లు రద్దు అయ్యాయని అనంత దివ్యంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు పిఎండి షఫీ పేర్కొన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలో అర్హత ఉన్న దివ్యాంగుల పెన్షన్లు తొలగించారని, అందులో ప్రత్యేకంగా పోలియో ఉన్నవారికి వికలత్వం శాతం పూర్తిగా తగ్గించడం జరిగిందన్నారు. జీవితకాలం పర్మనెంట్ సర్టిఫికెట్స్ ఉన్న వారి వికలాంగులకు సైతం పర్సెంటేజీ శాతం తగ్గించి తాత్కాలిక సర్టిఫికెట్లు జారీ చేశారన్నారు. వికలాంగత్వం సర్టిఫికెట్ల పూనమ్ పరిశీలనలో వైద్యులు సక్రమంగా పరిశీలన చేపట్టలేదని, చాలామంది వైద్యులు బ్రోకర్ల ద్వారా డబ్బులు తీసుకుని నిజమైన వికలాంగులకు అన్యాయం చేశారన్నారు. దీంతో అర్హత లేని వారికి సైతం వికలాంగత్వం సర్టిఫికెట్లు దక్కాయన్నారు. దీంతో నిజమైన దివ్యాంగులు పెన్షన్లు కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. నిజమైన వికలాంగులకు పెన్షన్ల తొలగింపు నిరసిస్తూ ఈనెల 25వ తేదీ కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లాలోని వికలాంగులతో కలిసి ఆందోళన నిర్వహిస్తున్నట్టు షఫీ పేర్కొన్నారు. దివ్యాంగులు నిర్వహించే పోరాటానికి వామపక్షాలు, మేధావులు మద్దతు ఇవ్వాలని శ్రీ సత్యసాయి జిల్లా దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షులు రామాంజనేయులు, హిందూపురం నియోజకవర్గం అధ్యక్షులు శ్రీకాంత్, పుట్టపర్తి నియోజకవర్గం అధ్యక్షులు నారాయణ లు పేర్కొన్నారు.

## రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు..
## సరిపడా యూరియా అందుబాటులో ఉంది..

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు.. సరిపడా యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తెలిపారు. రైతులు మీ గ్రామ పరిధిలోని రైతు సేవ కేంద్రాలకు వచ్చి ఎరువులను తీసుకోవచ్చన్నారు. ప్రభుత్వం నుంచి మీ గ్రామ సచివాలయం పరిధిలోనే వెళ్లే ఎరువులను తీసుకువెళ్లొచ్చన్నారు. రైతు సేవ కేంద్రం వద్ద సరిపడే స్టాక్ ఉంది.. గ్రామ, మండల వ్యవసాయ అధికారులను సంప్రదించి ఏ రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లాలనేది తెలుసుకోవచ్చన్నారు. ఎరువుల పంపిణీలో ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టరేట్ కార్యాలయం కంట్రోల్ రూమ్ నంబర్ 8500292992 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేట్ వారు యూరియా కావాలంటే కాంప్లెక్స్ కూడా తీసుకోమని అంటున్నారు.. అలాకాకుండా రైతులు ఏదైతే అడుగుతారో దాన్ని మాత్రమే ఇవ్వాలి.. వేరే ఇవ్వరాదని సూచించారు. రబీ కోసం రైతులు ఇప్పుడే యూరియాను తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతులెవరు పెద్దపెద్ద క్యూలైన్లలో నిలుచోవలసిన అవసరం లేదు.. సరిపడా యూరియా ఎరువులను అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## నాలుగు సంవత్సరాల బాలుడు మిస్సింగ్..

### మిస్సయిన గంటలోపే, తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్ మహిళ తన కుమారుడిని తీసుకొని నవోదయ కాలనీకి, సచివాలయంలో తన సొంత పని నిమిత్తం వచ్చింది. అక్కడ ఫారం ఫిల్, చేస్తున్న సమయంలో తన నాలుగేళ్ల కుమారుడు బయటకు వచ్చి తప్పిపోయాడు. మహిళ పోలీసులకు సచివాలయ సిబ్బందికి తన కుమారుడు తప్పిపోయాడని చెప్పగా సచివాలయ సిబ్బంది పోలీసులు వన్ టౌన్ పోలీస్ లకు సమాచారం ఇవ్వడంతో, బాలుడు తప్పిపోయిన గంట లోపే, చిన్నారిని పట్టుకొని తల్లిదండ్రులకు అప్పజెప్పారు.

# ఆర్డిటి సంస్థ పరిరక్షణ కోసం పోరాటం ఉధృతం

- గ్రామాలలో కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం, భారీ ర్యాలీలు
- త్వరలోనే మంత్రులు, ఎంపీలను కలసి వినతి పత్రాలు అందజేత
- పొలికేక రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ అఖిలపక్ష కమిటీ నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంత పేదల అభివృద్ధి ప్రదాత ఆర్ డి టి సంస్థ పరిరక్షణ కోసం.... ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం కోసం త్వరలో గ్రామస్థాయి నుంచి పోరాటాన్ని పెద్ద ఎత్తున ఉధృతం చేయనున్నట్లు జిల్లా ఎస్సీ ,ఎస్టీ అఖిలపక్ష కమిటీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో హోమ్ లో ఎస్సీ, ఎస్టీ అఖిల పక్ష కమిటీ పొలికేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అనంత పేద ప్రజలకు ఆర్ డి టి సంస్థ ద్వారా విద్య ,వైద్య సదుపాయాలు, పక్క గృహాలు, ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం, మహిళలకు పొదుపు సంఘాలు, తదితర ఏర్పాటుచేసి ప్రభుత్వాలకు దీటుగా అభివృద్ధి పథంలో నడిపించిందని కొనియాడారు. అలాంటి సంస్థ విదేశీ నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ నిలుపుదల చేయడం వల్ల... ఆర్టిటి ద్వారా పేదలు పొందే సేవలు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. దీనివల్ల వేల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఆర్డిటి సేవలు కొనసాగాలంటే... కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా.. సేవలు పొందిన ప్రజలతో మమేకమై... వారితో కలిసి గ్రామస్థాయి నుంచి పోరాటాలను... ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు. అందులో భాగంగా అనంతపురం, సత్య సాయి జిల్లాల కమిటీలు 15 రోజుల్లోపు 200 గ్రామాలు చొప్పున .. గ్రామాలలో విస్తృతంగా పర్యటించి.... ప్రజలకు కరపత్రాలు పంచి...



పదివేల మందితో ర్యాలీ నిర్వహించాలని కమిటీ నాయకులు సమావేశంలో చర్చించారు. దీంతోపాటు వచ్చే సోమ, మంగళవారాల్లో ఉమ్మడి జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులను, ఇద్దరు ఎంపీలను కలసి కేంద్ర ప్రభుత్వం ఆర్ డి ట సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేసేలా కృషి చేయాలని అఖిలపక్ష కమిటీల ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేయాలని కూడా సమావేశంలో నాయకులు నిర్ణయించారు. ఈనెల 24న సత్యసాయి జిల్లాలో రౌండ్ టేబుల్ సమావేశం, సెప్టెంబర్ 8న పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించాలని కూడా సమావేశంలో నాయకులు నిర్ణయించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్సీ ,ఎస్టీ సంఘాల నాయకులు ఎల్లన్న, బీసీ ఆర్ దాస్, కుంటిమది ఓబులేష్, సాకే హరి, శంకర్, అక్కులప్ప, దాసగానపల్లి కుల్లాయప్ప, చిరంజీవి, రమేష్ నాయక్, చిన్నపెద్దన్న, మడకశిర హనుమంతు, రాజగోపాల్, సూరి, బడిగిరాజు, రామంజి, శివరమణ, అది, సత్యం, విజయ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ తొలగింపుపై లబ్ధిదారులెవ్వరూ ఆందోళన చెందవద్దు..

### – ఎమ్మెల్యే పల్లె సింధూర..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: అర్హత కలిగిన ఏ లబ్ధిదారునికి పెన్షన్ ఆగిపోదని ప్రతి ఒక్క లబ్ధిదారునికి కూటమి ప్రభుత్వం పెన్షన్ అందజేస్తుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు.ప్రభుత్వ అధికారుల రీ వెరిఫికేషన్ లో కొంతమంది లబ్ధిదారుల పింఛన్ రద్దు అయినట్లు ఆందోళన చెందుతున్న విషయాన్ని స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. సదరం మెడికల్ క్యాంపు రీ వెరిఫికేషన్ లో పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు 1210 పెన్షన్లు రద్దు అయినట్లు అధికారులు ప్రకటించారు. అయితే ఇందులో అర్హులైనా లబ్ధిదారులకు ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూడాలని అందరికీ ప్రతినెల పెన్షన్ అందజేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో అర్హుల పెన్షన్లు రద్దు అయినట్లు ప్రజల నుంచి ఫిర్యాదు రాకూడదని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వ హయంలో ఎక్కువ మంది ఫేక్ మెడికల్ సర్టిఫికెట్లతో చాలా మంది ఎక్కువ పెన్షన్లు పొందుతున్నారని ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయంపై ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వ అధికారులతో పెన్షన్ల పై రీ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అయితే ఈ వెరిఫికేషన్ లో అధికారుల కొన్ని లోపాల వల్ల అర్హులకు కొంత అన్యాయం జరిగి వుండవచ్చుననే విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం వెంటనే విచారణ చేసి అర్హులైన లబ్ధిదారులందరికీ పెన్షన్లు మంజూరు



చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సూచించినట్లు తెలిపారు. రద్దు అయిన పెన్షన్ల లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులు ఇచ్చిన నోటీసులు కూడా వెనక్కు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇందులో దివ్యాంగులు మరియు ఇతరుల పెన్షన్ సాంకేతిక కారణాల వల్ల అధికారులు తొలగించి ఉంటే తప్పకుండా ఆ పెన్షన్లు మంజూరు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం అధికారులకు సూచించినట్లు వెల్లడించారు. అర్హులైన వారి పెన్షన్ ను అధికారులు రీ వెరిఫికేషన్ లో తొలగించి ఉంటే గ్రామీణ ప్రాంతంలోని లబ్ధిదారులు వెంటనే స్థానిక ఎంపీడీవో వద్దకు వెళ్లి తిరిగి అప్లై చేసుకోవచ్చుననీ తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీకి చెందిన వారు పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు తప్పకుండా పెన్షన్లు మంజూరు చేస్తామని ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని పుట్టపర్తి ఎమ్మెల్యే బాధిత పెన్షన్ లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు.

# ఎరువుల నిల్వలపై జాయింట్ టాస్క్‌ఫోర్స్ మెరుపుదాడులు చేయాలి..

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, .

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అమరావతి నుంచి శుక్రవారం ఖరీఫ్ – 2025 సమయంలో ఎరువుల లభ్యతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులు, తదితరులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ లు, వ్యవసాయ శాఖ స్పెషల్ సిఎస్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు ఆదేశాలిచ్చారు. వ్యవసాయ అధికారులు, కోపరేటివ్ అధికారులు, రెవెన్యూ అధికారులు ఆలోచించి.. ధ్రువీకరించుకొని ఎరువులను సరిపడా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా, మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని, అగ్రికల్చర్, కోపరేటివ్, మార్క్ ఫెడ్, పోలీస్, రెవెన్యూ అధికారులతో జాయింట్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. హెచ్.ఎల్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్ ని ఇందుకు హెడ్ గా నియమించాలని, ప్రతిరోజు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలన్నారు. ఎరువుల నిల్వలపై జాయింట్ టాస్క్ ఫోర్స్ మెరుపుదాడులు చేయాలన్నారు. మండల స్థాయిలో పేపర్ ఆర్టికల్స్ ని జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలించి రీజాయిండర్స్ ఇవ్వాలన్నారు. ఎరువుల రిటైలర్సు, హోల్సేలర్లతో జిల్లా వ్యవసాయ అధికారి సమావేశం నిర్వహించాలన్నారు. ఈరోజు రైతు సేవ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ చేయాలని, ప్రైవేట్ ఏజెన్సీలను మార్క్ఫెడ్ డిఎం, కోపరేటివ్ కార్యాలయాలను కార్యాలయాలను డిసిఓ తనిఖీలు చేయాలని, రోజు తనిఖీలు నిర్వహించాలన్నారు.





## బిజెపి రాష్ట్ర కమిటీలో జిల్లా నుంచి ముగ్గురికి కీలక పదవులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర కమిటీలో అనంతపురం జిల్లా నుంచి ముగ్గురు నాయకులకు కీలక పదవులు లభించాయి. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ శుక్రవారం ప్రకటించిన బిజెపి రాష్ట్ర కమిటీలో అనంతపురం జిల్లాకు సముచిత స్థానం కల్పించడంతో జిల్లా నాయకత్వం హర్షం వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర కమిటీలో నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా సంధి రెడ్డి శ్రీనివాసులు,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కాపు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర సేల్స్ కన్వీనర్గా కన్నంపల్లి చిరంజీవి రెడ్డి నియమితులయ్యారు.ఈ నియామకాల ద్వారా అనంతపురం జిల్లా నాయకత్వానికి రాష్ట్ర స్థాయిలో విశిష్ట స్థానం లభించింది. పార్టీ విస్తరణలో జిల్లా నాయకుల కృషి, కార్యకర్తల పోరాటం, ప్రజల నమ్మకం ఫలితంగా ఈ గౌరవం దక్కిందని పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి. రాష్ట్ర కమిటీలో అనంతపురం జిల్లాకు లభించిన ఈ కీలక పదవులు, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి, బీజేపీ సిద్ధాంతాల వ్యాప్తికి మరింత బలాన్నిస్తాయని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. బిజెపి రాష్ట్ర కమిటీలలో ఎన్నికైన నాయకులకు బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అర్హులైన దివ్యాంగ పింఛన్లను తొలగించడం లేదు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: బోగస్ దివ్యాంగ సర్టిఫికెట్లతో పింఛన్లు పొందుతున్న వారిని గుర్తించి... రద్దు చేయడానికి కూటమి ప్రభుత్వం దివ్యాంగ పింఛన్ల పున :పరిశీలన చేయాలని నోటీసులు ఇస్తుంది తప్ప... అర్హులైన దివ్యాంగ పింఛన్లను ఎక్కడ తొలగించదని... ఎవరు ఆందోళన చెందవద్దని అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి టిడిపి నాయకులు ఎడపల్లి మంజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత వైసిపి ఐదేళ్ల పాలనలో నకిలీ ధ్రువీకరణ వైద్య పత్రాలతో పొందుతున్న దివ్యాంగుల పింఛన్లు తొలగించడం జరుగుతుందన్నారు. నోటీసులు అందుకొని.. అర్హులైన దివ్యాంగులు ఆందోళన చెందకుండా మండలం ఎంపీడీవో కార్యాలయంలో వైద్య ధ్రువీకరణ పత్రంతోపాటు, ఆధార్ కార్డు జిరాక్స్ , సంబంధిత అధికారులు జారీ చేసిన నోటీస్ ప్రతులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు అందజేసి, అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే సదరం క్యాంపులకు హాజరు కావాలని మంజు తెలిపారు.

## ఆర్కే నగర్లో యువతి ఆత్మహత్య

అనంతపురం నగరంలోని మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమియ తన తండ్రి ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకునది. మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఐ శాంతి లాల్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. గత కొంతకాలంగా సుమియా,(32)అనారోగ్యంతో బాధపడుతూ ఉందని, మానసిక డాక్టర్ వద్ద చికిత్స పొందుతూ ఉందని గత కొన్ని రోజులుగా మనస్తాపంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, సుమియా తండ్రి ఫిర్యాదు చేశారు ఉరివేసుకుని చనిపోయినట్లు సుమియా తండ్రి పోలీసులకు తెలియజేశారు.బాడిని పోస్టుమార్టం నిమిత్తం. అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య



కూడేరు మేజర్ న్యూస్ : కూ డేరు మండలం శివరాంపేట గ్రామానికి చెందిన రైతు సి సీనప్ప 35 సంవత్సరాలు తండ్రి చెన్నయ్య శుక్రవారం ఉదయం అప్పుల బాధ తాళ లేక ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు చెలగూరి గ్రామానికి చెందిన సీనప్ప మూడు సంవత్సరాల కిందట శివరాంపేటలో వచ్చి నివాసం వుంటున్నాడు. తన సొంత ఊరిలో ఉన్న ఆరు ఎకరాల పొలంలో వేరుశనగ, కంది వేసి పంటలు పండించేవాడు పెట్టుబడి కోసం తెలిసిన వారి దగ్గర నాలుగు లక్షల 50 వేల రూపాయలు అప్పుచేసాడు. పంటలు పండక నష్టం రావడంతో అప్పులు ఎలా తీర్చాలో దిక్కు తెలియక ఇంటిలో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కూ ఉరి వేసుకుని చనిపోయినట్లు్న పోలీసులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు వున్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినారు.

## ఇంటి నుంచి వెళ్లిపోయిన వ్యక్తి

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని రూరల్ పరిధిలో పాపంపేటలో నివాసం ఉంటున్న సేక్షా.(41) మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదని తన భార్య, ఇద్దరు పిల్లలతో గొడవ పడి ఇంటి నుంచి ఈనెల 13వ తేదీ వెళ్ళిపోయాడు ఇప్పటివరకు ఇంటికి రాకపోవడంతో శిక్ష భార్య రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు.

# ప్రశాంతంగా గణేష్ వేడుకలు నిర్వహించాలి..

## - వేడుకల్లో అల్లర్లకు పాల్పడితే రౌడీషీట్లు ఓపెన్ చేస్తాం - సీఐ నీలకంఠేశ్వర్



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : ప్రశాంతంగా వినాయక చవితి పండుగ నిర్వహించుకోవాలని, వినాయక పండుగ వేడుకలను ప్రజలందరూ పార్టీలకు అతీతంగా జరుపుకోవడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు ప్రజలు సహకరించాలని రూరల్ సీఐ నీలకంఠేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఎస్ పి జగదీష్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గం రూరల్ పరిధిలోని కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం, కంబదూర్ మండల లోని అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలు పెట్టె నిర్వహులు ఖచ్చితంగా, జిల్లాలో వినాయక ఉత్సవాల అనుమతుల కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన జిఎఎన్ఈఎస్హెచ్యుటిఎస్ఏవి. ఎన్ఈటి అనే వెబ్సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్లైన్లో అనుమతులు పొందాలి. అనుమతి పత్రంలో సూచించిన నిబంధనలను తప్పక పాటించాలి. ప్రైవేట్ స్థలంలో మంటపం ఏర్పాటు చేస్తే, స్థల యజమాని నుండి రాతపూర్వక అనుమతి తప్పనిసరి. మంటపం ఏర్పాటు చేసే ప్రదేశానికి సంబంధించిన అనుమతి పత్రాల ప్రతులు మంటపంలో అందుబాటులో ఉంచాలి. ముఖ్యంగా, మంటపం నిర్మించేటప్పుడు, మంటపాన్ని విద్యుత్ కాంతులతో ఏర్పాటు చేసేటప్పుడు, చాలా జాగ్రత్తగా విద్యుత్ ఉపయోగించుకోవాలని, విద్యుత్ పనులను ఎలక్ట్రిషన్ తోనే చేయించాలి. పర్యావరణ కాలుష్యం జరగకుండా మట్టి గణపతి విగ్రహాలు మాత్రమే ప్రతిష్టించాలి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వాడరాదు. మంటపాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. ఉత్సవాలు ముగిసిన తరువాత విగ్రహ నిమజ్జనం కోసం ప్రభుత్వం గుర్తించిన ప్రదేశాలలో మాత్రమే నిమజ్జనం చేయాలి. వినాయక ఉత్సవాలు ఎటువంటి మత విద్రోహాలకు పాల్పడకుండా, అన్ని మతాలవారు కలిసిమెలిసి సంతోషంగా పండగ జరుపుకోవాలని, ఈ ఉత్సవాలు ఎవరైనా అల్లరి ముకలు ఉద్దేశపూర్వకంగా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తే, చట్టపరమైన చర్యలతో పాటు రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని నిర్వహకులకు, ప్రజలకు తెలియజేశారు.

## ఇంటి స్థలాలను కేటాయించండి



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణం లోని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంప్ కార్యాలయంలో సింహగిరిఫోర్ వీలర్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను వినతి పత్రం ద్వారా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు విన్నవించారు. యూనియన్ సభ్యులు ప్రధాన సమస్య అయిన సొంతింటి కలను నెరవేర్చాలని తమకు ఇంటి స్థలాలను కేటాయించి గృహ వసతిని కల్పించాలని, యూనియన్ లోని 77 మందికి ఇంటి స్థలాలను కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వారి సమస్యల పైన సానుకూలంగా స్పందించారని యూనియన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమం లో యూనియన్ గౌరవ అధ్యక్షులు ఈరప్ప, నరసింహ మూర్తి, తిప్పేస్వామి, వైస్ ప్రెసిడెంట్ రవి, సెక్రటరీ సైపుల్ల, కోశాధికారి సోము, సభ్యులు నంద, దాదు,నాగేంద్ర,టీ. నందిష్, సన్నీ,చిన్నకేశవులు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.